సాక్షి 24|7

యాదాద్రి భువనగిరి

ఆదివారం 27-8-2017



పోచంపల్లిలో చేనేత వస్త్రాలతో తయారు చేసిన వినాయకుడి విగ్రహం



పెద్దలకే పాలీహౌస్


చిన్న, సన్నకారు రైతులకు అందని చేయూత

ఉద్యానవన పంటల సాగులో ఔత్సాహిక రైతులకు చేయూతనిస్తూ ఆయా ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా మారుస్తామని ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వం.. ఆచరణలో విఫలమైంది. నాణ్యమైన ఉత్పత్తులతో పాటు అధిక దిగుబడి సాధించేందుకు ప్రవేశపెట్టిన పాలీహౌస్ పథకం ఆశించిన ఫలితాలివ్వడం లేదు. అవగాహన లేమి, భారంగా మారిన వాటా ధనం, బ్యాంకుల నిబంధనలు వెరసి చిన్న, సన్నకారు రైతులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా జిల్లాలో పాలీహౌస్ సేద్యం పురోగతి సాధించలేకపోతోంది.

- యాదాద్రి భువనగిరి జిల్లాలో కనిపించని పురోగతి
- భారంగా మారిన వాటా ధనం.. కొర్రీలు పెడుతున్న బ్యాంకులు
- బడా రైతులకే రుణాలు.. పందిరి సాగువైపు బక్క రైతు చూపు

బొమ్మలరామారం : యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 4,051 హెక్టార్లలో కూరగాయ తోటలు సాగవుతున్నాయి. ప్రత్యేకించి బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాలు ఉద్యానవన పంటలకు ప్రసిద్ధి. ఈ రెండు మండలాల్లో

- మిగతా 2లో ▶



వక్రతుండాయ.. వందనం

జిల్లాలో వాడవాడలా వెలిసిన గణనాథులు విశేష పూజలందుకుంటున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శనివారం భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు చేశారు. పలు చోట్ల ఏర్పాటు చేసిన మట్టి ప్రతిమలు, పోచంపల్లిలోని చేనేత విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

వీకెండ్ స్పెషల్

- వివరాలు 7 8,9 10 లో



పోచంపల్లి చేనేత కళ అద్భుతం



ప్రాచీన సంప్రదాయ చేనేత కళ అద్భుతంగా ఉందని విదేశీ ప్రతినిధులు కొనియాడారు. యూరోపియన్ దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రొఫెసర్ల బృందం శనివారం పోచంపల్లిని సందర్శించింది. టూరిజం పార్క్, చేనేత గృహాలను పరిశీలించారు.

-భూదాన్‌పోచంపల్లి (భువనగిరి) - వివరాలు 4లో

సెప్టెంబర్ 18,19 తేదీల్లో బతుకమ్మ చీరల పంపిణీ



సెప్టెంబర్ 18, 19 తేదీల్లో జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్‌తో వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఆమె మాట్లాడారు.

-సాక్షి, యాదాద్రి - 16లో

నల్లగొండలోనూ గుర్మీత్‌సింగ్ సౌధ

- చిట్యాల మండలం వెలిమినేడులో బాబా గుర్మీత్ రామ్ రహీం సింగ్ డేరా సచ్ఛ సౌధ
- 56 ఎకరాల విస్తీర్ణంలో 2007లో ఏర్పాటు
- ఆయన సినిమాలు స్థానిక థియేటర్‌లో ఉచిత ప్రదర్శన
- స్థానికులను అప్పట్లో హరియాణా తీసుకెళ్లిన బాబా అనుచరులు



హరియాణాకు చెందిన ఆధ్యాత్మిక బాబా డేరా సచ్ఛ సౌధ వ్యవస్థాపకుడు గుర్మీత్ రామ్ రహీంసింగ్ ఆస్తులు నల్లగొండ జిల్లాలోనూ ఉన్నాయి. చిట్యాల మండలం వెలిమినేడు శివారులో జాతీయ రహదారి పక్కన 56 ఎకరాల్లో డేరా సచ్ఛ సౌధను ఏర్పాటు చేశారు. రేప్ కేసులో దోషిగా తేలిన నేపథ్యంలో ఇక్కడున్న ఆయన ఆస్తుల విషయం చర్చనీయాంశమైంది.

- చిట్యాల - మెయిన్‌లో

పెద్దలకే పాలీహౌస్

మొదటి పేజీ తరువాయి

2,061 హెక్టార్లలో కూరగాయ సాగు జరుగుతుంది. జిల్లాలో పండించే సగం కూరగాయల్లో ఈ రెండు మండలాల నుంచే సగానికి పైగా ఉత్పత్తి అవుతున్నాయి. హైదరాబాద్‌కు చేరువలో ఉండడం.. మార్కెటింగ్ చేసుకోవడానికి ట్రాన్స్‌పోర్టింగ్ కూడా అనుకూలంగా ఉండడంతోనే ఈ రెండు మండలాల రైతులు దశాబ్దాల కాలంగా కూరగాయలు, ఆకు కూరల సాగుపై ఆసక్తి చూపుతున్నారు. ఈ ప్రాంత రైతులకు హైదరాబాద్‌లోని మార్కెట్‌లలో ప్రత్యేక గుర్తింపు ఉంది.

రెండు మండలాలపై దృష్టి సారించిన అధికారులు

అత్యధికంగా కూరగాయలు, ఆకు కూరలను సాగు చేస్తుండడంతో అధికారులు తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాలపై దృష్టి సారించారు. రాష్ట్ర రాజధాని అతి సమీపంలో ఉండడం, జిల్లాలోని నేలలు అన్ని రకాల కూరగాయలు, పూల సాగుకు అనుకూలమైనవిగా గుర్తించారు. హైదరాబాద్‌కు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున దిగుమతి అవుతున్న కూరగాయలు, ఆకు కూరలు, పూలకు చెక్ పెట్టాలనే ఆలోచనకు వచ్చారు. ఈ క్రమంలో తుర్కపల్లి, బొమ్మలరామారం మండలాల్లో ఉద్యాన పంటలను సాగు మరింత పెంచేందుకు రైతులకు చేయూతనివ్వాలని నిర్ణయించారు. అందులో భాగంగా పాలీహౌస్, పందిరి సాగును అభివృద్ధి చేయాలనకున్నారు. కానీ, సరైన సహకారం లేకపోవడంతో పాలీహౌస్‌ల నిర్మాణానికి సన్న, చిన్నకారు రైతులు ఆసక్తి చూపడం లేదు. చివరికి ఈ పథకం పెద్ద రైతులకే పరిమితమైంది.

అనుకూలంగా లేని నిబంధనలు

పాలీహౌస్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలంటే గ్యారెంటీ తప్పనసరి కావడంతో వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. బ్యాంకర్లు నానా కొర్రీలు పెడుతుండడంతో సన్న, చిన్నకారు రైతుల్లో పాలీహౌస్ పథకంపై ఆశలు సన్నగిల్లాయి. పెట్టుబడికి బయపడని బడా రైతులే కొంత వరకు ధైర్యం చేసి పాలీహౌస్‌ల నిర్మాణానికి ముందుకొస్తున్నారు. ఆర్థికంగా లేని రైతులకు పథకం అందని ద్రాక్షగానే మారింది.

ఆకర్షించని సబ్సిడీ..

ఉద్యాన పంటలను ప్రోత్సహించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం భారీగా సబ్సిడీలను ప్రకటించింది. కానీ, అనుకూలంగా లేని నిబంధనలతో ఆశించిన ఫలితాలు రావడం లేదు. ఎకరం విస్తీర్ణంలో పాలీహౌస్ నిర్మాణానికి రూ.40లక్షల వరకు ఖర్చు వస్తుండగా ప్రభుత్వం నుంచి రూ.30లక్షల (75శాతం)వరకు రాయితీ లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.37 లక్షల(95 శాతం) వరకు సబ్సిడీ అందుతుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2015–16 ఆర్థిక సంవత్సరంలో 47 మంది రైతులకు 75.28 ఎకరాల్లో పాలీహౌస్‌ల నిర్మాణానికి రూ. 78.05 కోట్లు రాయితీ అందింది. యాదాద్రి భువనగిరి జిల్లా విషయానికొస్తే 2016–17 ఆర్థిక సంవత్సరంలో 16 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 12 మందికి 12 ఎకరాల్లో మంజూరు లభించింది. 2017–18 సంవత్సరానికి 18 మంది దరఖాస్తు చేసుకోగా ఆరుగురికి మాత్రమే ఆరు ఎకరాల్లో అనుమతి లభించింది.

ఇలా చేయాలి

- ఉద్యానవన శాఖ ద్వారానే వాటా ధనాన్ని రుణంగా మంజూరు చేయాలి.
- బ్యాంకులు సహకరించేలా చూడాలి.
- నిభంధనలు మరింత సరళీకృతం చేయాలి.

ఖర్చు ఇలా..

ఎకరం స్థలంలో పాలిహౌస్ నిర్మాణానికి : రూ.40లక్షలు
ప్రభుత్వం ఇస్తున్న రాయితీ : రూ.30లక్షలు
ఎస్సీ, ఎస్టీ రైతులకు : రూ.37లక్షలు

- చిన్న, సన్నకారు రైతులకు వందశాతం రాయితీ ఇవ్వాలి.
- రైతుల్లో చైతన్యం తేవాలి.

ఆసక్తి చూపడం లేదు



సన్న, చిన్న కారు రైతులకు పాలీహౌస్‌ల నిర్మాణంపై ఆసక్తి తగ్గింది. ప్రభుత్వం భారీగా రాయితీలు ఇస్తున్నప్పటికీ వాటా ధనం భారంగా మారింది. ఎక్కువ శాతం రైతులు పందిరి, షెడ్ నెట్‌ల సాగుపై మక్కువ చూపుతున్నారు.

–సురేష్, జిల్లా ఉధ్యానవన అధికారి

ప్రభుత్వమే రుణం మంజూరు చేయాలి



పాలీహౌస్ నిర్మాణానికి రైతు వాటాను ప్రభుత్వమే మంజూరు చేయాలి. బ్యాంకులు పెట్టే తిప్పలకు ఆసక్తి తగ్గుతుంది. పాలీహౌస్ నిర్వహణ, సాగులో మెలకువలపై ఉద్యానవ శాఖ అధికారులు సలహాలు, సూచనలు ఇస్తుండాలి. రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండాలి.

–మోకు మధుసూదన్‌రెడ్డి, రైతు, మర్యాల

పందిరి సాగే మేలు..



పాలీహౌస్ కన్నా పందిరి సాగే మేలు.సన్న, చిన్న కారు రైతులకు పాలీహౌస్ నిర్మాణం భారంగా ఉంది. నిర్వహణ, మార్కెటింగ్ రైతులకు అలవడడం లేదు. పాలీహౌస్‌కు ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతో చాలా మంది రైతులకు పందిరి సాగు, షెడ్ నెట్, స్ప్రింక్లర్లు, డ్రిప్‌లాంటి పరికరాలు అందించాలి.

–కొలను చంద్రశేఖర్‌రెడ్డి, రైతు,జలాల్‌పూర్

పందిరి సాగుపై పెరుగుతున్న ఆసక్తి

జిల్లా రైతులు పందిరి సాగుపై ఆసక్తి కనబరుస్తున్నారు. దిగుబడి అధికంగా రావడంతో పాటు పంటకాలం రెట్టింపు కావడంతో పందిరి సాగుపై మొగ్గుతున్నారు.అంతేకాకుండా ఉద్యానవన శాఖ ద్వారా ప్రతి రైతుకు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో 50 శాతం సబ్సిడీతో పథకం అందుబాటులో ఉండడం మరో కారణం. ఎకరానికి రూ.2లక్షల చొప్పున రెండున్నర ఎకరాలకు రూ.5లక్షలు ఖర్చు వస్తుంది. దాంట్లో రూ. 2.50లక్షలు సబ్సిడీ లభిస్తుండడంతో రైతులు పందిరి సాగుపై ఉత్సాహం కనబరుస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో జాబ్‌కార్డు ఉన్న కూలీలకు అర ఎకరంలో 100 శాతం సబ్సిడీతో పందిరిసాగు పథకం అందుబాటులో ఉంది.

పాలీహౌస్ విషయంలో వెనుకబడిన అధికారులు..

పందిరి సాగులో లక్ష్యానికి చేరువలో..

జిల్లాలో పందిరి సాగు ఇలా(ఎకరాల్లో)..

సంవత్సరం	లక్ష్యం	పూర్తయింది..
2016–2017	200	190
ఉపాధిహామీలో	1,000	600

పందిరి సాగులో లక్ష్యం దిశగా సాగుతున్నారు. జిల్లాలో 2016–2017 ఆర్థిక సంవత్సరంలో 200 ఎకరాల్లో పందిరి సాగును ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 90 శాతానికి పైగా టార్గెట్ చేరుకున్నారు. ఉపాధిహామీ పథకంలో సైతం 1,000 ఎకరాల్లో పందిరి సాగు టార్గెట్ ఉండగా ఇప్పటికే సుమారు 60 శాతం లక్ష్యానికి చేరుకున్నారు. పందిరి సాగు ధరలు అందుబాటులో ఉండడం.. రైతులు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో అధికారులకు లక్ష్య సాధన సులువైంది.



పందిరిపై సాగవుతున్న కూరగాయల తోట

చేనేత జిల్లా కోకన్వీనర్‌గా శ్రీనివాస్



రామన్నపేట (నకిరేకల్) : బీజేపీ చేనేత సెల్ జిల్లా కోకన్వీనర్‌గా రామన్నపేటకు చెందిన బేతు శ్రీనివాస్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, చేనేత సెల్ జిల్లా కన్వీనర్ ఓగూరి రఘు శనివారం ఆయనకు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు పాటుపడతానన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రెడ్డి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా క్రాంతికుమార్‌రెడ్డి

మోత్కూరు : రెడ్డి జాగృతి విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా మోత్కూరు మండల కేంద్రానికి చెందిన కంచర్ల క్రాంతికుమార్‌రెడ్డిని నియామకంచేస్తూ ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిట్ట శ్రీనివాస్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా శనివారం కాంత్రికుమార్ విలేకరులతో మాట్లాడుతూ రెడ్డి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు.

వినాయకులకు చేనేత కండువాల బహూకరణ

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని హ్యాండ్లూమ్ పార్క్‌లో తయారైన భారీ చేనేత కండువాలను శుక్రవారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్, బాలాపూర్ వినాయక విగ్రహాల మెడలో వేసి ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేశ్వరస్వామి దేవాలయంలో పూజలు చేసిన అనంతరం 25 మీటర్ల కండువాను ఖైరతాబాద్ విగ్రహా నికి, 12.50 మీటర్ల కండువాను బా లాపూర్ వినాయక విగ్రహాలకు ఎంపీ రాపోలు ఆనందభాస్కర్ చేతుల మీదుగా బహూకరించారు. కార్యక్రమంలో పార్క్ చైర్మన్ కడవేరు దేవేందర్, డైరెక్టర్లు భారత లవకుమార్, చిక్క కృష్ణ, సీత దామోదర్, చిట్టిపోలు గోవర్ధన్, కొంగరి అంజయ్య, బోగ నాగార్జున, చిక్క వెంకటేశం, అలిండియా హ్యాండ్లూమ్ బోర్డు సభ్యుడు కర్నాటి ధనుంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, పోచంపల్లి అర్బన్‌బ్యాంకు చైర్మన్ చిట్టిపోలు శ్రీనివాస్, సూరపల్లి రమేశ్, దుర్వాసులు పాల్గొన్నారు.



ఖైరతాబాద్ వినాయకుడికి పోచంపల్లి చేనేత కండువా కప్పుతున్న రాపోలు తదితరులు

ఆకట్టుకుంటున్న పోచంపల్లి ఇక్కత్ గణనాథుడు

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలో టైఅండ్ డై సిల్క్ చీరెల ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. మట్టితో తయారైన గణపయ్యను పల్లకీలో మోస్తున్న వ్యక్తులు, చేనేత వస్త్రాలు ధరించడం, మండపం చేనేత వస్త్రాలతో ఏర్పాటు చేయడం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నేతాజీ యువజ న సమాఖ్య, తెలంగాణ విద్యార్థి యువజన జేఏసీ, 101 యూత్ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి శనివారం పూజలు నిర్వహించారు. తడక వెంకటేశం, శెట్టి శ్రీనివాస్, గునిగంటి రమేశ్, బొడిగె లింగం, వంగూరి కృష్ణ, కీర్తి సంజీవ, మాటూరి సుధాకర్, రాజు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భక్తులు

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బీబీనగర్ : క్రిమిసంహారక మందు తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఓ యువకుడు చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఎస్ఐ సురేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చౌటుప్పల్ మండలం పడమటిసోమారం గ్రామానికి చెందిన లిఫ్ట్ మెకానిక్ వాకిటి లింగారెడ్డి(25) ఇంట్లో మందలించడంతో మనస్థాపం చెంది క్రిమి సంహారక మందు తాగాడు. అపస్మార స్థితిలోకి వెళ్లిన లింగారెడ్డిని గాంధీ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

దశలవారీగా సమస్యల పరిష్కారం



శ్మశానవాటిక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కిశోర్

మోత్కూరు : గ్రామాలల్లో మౌలిక సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండలంలోని పాలడుగు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న శ్మశానవాటిక పనులకు శంకుస్థాపన చేశారు. అలాగేసీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో శ్మ శానవాటికల కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, ఎంపీపీ ఓర్సులక్ష్మి, సింగిల్‌విండో చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, సర్పంచ్ కొంపెల్లి అనిత, తహసీల్దార్ దశరథ, ఎంపీడీఓ కె.వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.మేఘారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు కె.ప్రకాశ్‌రాయుడు, పొన్నాల వెంకటేశ్వర్లు, నిమ్మల వెంకటేశ్వర్లు, కందుల విక్రాంత్, కోమటి మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గు కల్తీ

కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్టు అక్రమార్కులు బొగ్గునూ కల్తీ చేస్తున్నారు. సిమెంట్ ఫ్యాక్టరీకి సరఫరా అయ్యే నాణ్యమైన బొగ్గులో నాసి రకం కలుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. నకిరేకల్ కేంద్రంగా నాలుగు నెలలుగా సాగుతున్న దందా గుట్టును ఖాకీలు రట్టు చేశారు.



కడపర్తి శివారులో సింగరేణి బొగ్గు కల్తీ డంపింగ్ కేంద్రం



పోలీసులు సీజ్ చేసిన ఆరు లారీలు, జేసీబీ

- నకిరేకల్ కేంద్రంగా జీరో వ్యాపారం
- నాణ్యమైన బొగ్గులో నాసిరకం కలుపుతున్న వైనం
- నాలుగు నెలలుగా సాగుతున్న దందా గుట్టును రట్టు చేసిన ఖాకీలు
- ఆరు లారీలు, జేసీబీ స్వాధీనం

నకిరేకల్ :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి నుంచి నిత్యం మూడు లారీల బొగ్గు వాడపల్లి సమీపంలోని డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి సరఫరా అవుతోంది. అయితే హైదరాబాద్‌కు చెందిన రఘురామ్, గణేష్, యాదయ్య అనే వ్యక్తులు సదరు సింగరేణి నుంచి వచ్చే బొగ్గు లారీల యజమానులతో కుమ్మక్కయ్యారు. ఈ లారీలు సింగరేణి నుంచి వయా కోదాడ మీదుగా వాడపల్లిలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి వెళ్లాల్సి ఉంటుంది. సదరు వ్యాపారులు నకిరేకల్‌లోని కడపర్తిరోడ్డు వెంట డంపింగ్ కేంద్రం నెలకొల్పారు. ఇక్కడ డేరాను ఏర్పాటు చేసి గ్రేడింగ్ మిషన్‌తో బొగ్గును గ్రేడ్ చేస్తున్నారు. సింగరేణి బొగ్గును తీసుకుని వస్తున్న లారీలను నకిరేకల్‌లోని డంపింగ్ కేంద్రానికి తరలించి ఇక్కడ బొగ్గును కల్తీ చేసి తిరిగి డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

నాలుగు నెలలుగా ..

నకిరేకల్ కేంద్రంగా సింగరేణి బొగ్గు కల్తీ వ్యాపారం నాలుగు నెలలుగా గుట్టుచప్పుడు కాకుండా సాగుతోంది. సింగరేణి నుంచి గ్రేడ్–1 లారీ లోడ్‌కు రూ.95వేలు ధర పలుకుతుంది. ఈ బొగ్గులో టన్ను రూ.4వేల నుంచి రూ.5వేల ధర ఉంటుంది. లారీలో సుమారు 21టన్నుల బొగ్గు నింపుతారు. లోగ్రేడ్‌కు సంబంధించి సింగరేణి బొగ్గు లారీ లోడుకు రూ.31,500 ధర ఉంటుంది. ఈ లోగ్రేడ్ బొగ్గు టన్నుకు రూ.1500పలుకగా, పొడిబొగ్గు లారీలోడు రూ.21వేయి ధర ఉండగా టన్నుకు రూ.1000 ధర ఉంటుంది. సదరు ముగ్గురు పథకం ప్రకారం సింగరేణి నుంచి డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి వచ్చే లారీల యజమానులతో కుమ్మక్కై సింగరేణి నుంచి గ్రేడ్ –1 లారీ లోడ్ తెప్పించి నకిరేకల్‌లోని కడపర్తి రోడ్డు వెంట ఉన్న డంపింగ్ కేంద్రంలో చేరవేస్తారు. ఇక్కడ గ్రేడ్–1బొగ్గును వేరు చేసి కొంత లోగ్రేడ్ బొగ్గు, కొంత పొడిబొగ్గును మిక్సింగ్ చేసి తిరిగి లారీ లోడును డక్కన్‌సిమెంట్ ఫ్యాక్టరీకి పంపిస్తున్నారు.

ప్రతి రోజు మూడు లారీలు..

నాలుగు నెలలుగా సాగుతున్న సింగరేణి బొగ్గు కల్తీదందాతో సదరు వ్యాపారులు లక్షల రూపాయలను అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నారు. ప్రతి రోజు మూడు లారీలు ఎగుమతి అయితే ఒక్కలారీ లోడు విలువ రూ.95వేలు కాగా మూడు లారీలకు కలుపుకుని రూ.2.85లక్షలు ఉంటుంది. ఇలా ప్రతి రోజు లోగ్రేడ్‌బొగ్గు, పొడిబొగ్గును తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధర పలికే గ్రేడ్–1 సింగరేణి బొగ్గులో మిక్సింగ్‌చేసి పంపడంతో ప్రతి రోజు లక్షల్లోనే ఆదాయం ఉంటోంది. ఈ నాలుగు నెలలలో కోట్ల రూపాయల పైగా సొమ్ము పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది.

ఆరు లారీలు, జేసీబీ స్వాధీనం

నకిరేకల్‌లోని కడపర్తి రోడ్డులో సాగుతున్న అక్రమ బొగ్గు కల్తీ డంపింగ్ కేంద్రంపై శుక్రవారం మధ్యాహ్నం స్థానిక సీఐ సుబ్బిరామిరెడ్డి, ఎస్‌ఐ నర్సింహారావు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది దాడులు చేశారు. డంపింగ్ కేంద్రం వద్ద ఆరు సింగరేణి బొగ్గు లోడు లారీలు, జేసీబీని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు దాడి చేసిన క్రమంలో లారీ డ్రైవర్‌లు పరారయ్యారు. డంపింగ్ కేంద్రాల వద్ద ఉన్న వర్కర్ కుమ్మం సైదులును పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. సదరు వర్కర్ సైదులు మహబూబ్ నగర్ జిల్లా వాసి. ఈ వర్కర్‌ను పోలీసులు ఆరా తీయగా హైదరాబాద్‌కు చెందిన రఘురామ్, గణేష్, యాదయ్యలు ఇక్కడ డంపింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి సింగరేణి బొగ్గును కల్తీ చేసి వాడపల్లి సమీపంలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నట్లు పోలీసులతో పేర్కొన్నాడు. ఈ సమాచారాన్ని వాడపల్లిలోని డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తెలియజేయడంతో అక్కడి నుంచి క్వాలిటీ మేనేజర్ నర్సింహారావు నకిరేకల్‌కు చేరుకున్నారు. నర్సింహారావు ఫిర్యాదు రఘురామ్, గణేష్, యాదయ్యలపై, ఆరు లారీల యజమానులపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని తెలిపారు. ధనూష్ ఎంటర్ ప్రైజర్స్ హైదరాబాద్ పేరుతో బిల్లులు దొరికాయని తెలిపారు. గ్రేడ్ 1 రకం సింగరేణి బొగ్గును తీసుకువచ్చి లోగ్రేడ్‌లో ఉన్న అదే సింగరేణి బొగ్గును మిక్సింగ్ చేసి డక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలిస్తున్నట్లు తెలిపారు.



గ్రేడింగ్ చేసే మిషన్

సోదరి పరిస్థితి బాగోలేదని..

- మనస్తాపంతో తమ్ముడి ఆత్మహత్య

మిర్యాలగూడ రూరల్ : దంపతుల మధ్య నెలకొన్న చిచ్చు ఒకరి బలవన్మరణానికి దారి తీసింది. వివరాలు.. మండల పరిధిలోని తుంగపహాడ్ గ్రామానికి చెందిన దొంతరబోయిన పాండు, విజయలక్ష్మిలకు కుమారుడు , కూతురు సంతానం. కుటుంబ తగాదాల కారణంగా తల్లిదండ్రి నాలుగేళ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నారు. అయితే అప్పటికే కుమార్తెకు వివాహం చేశారు. కాగా కుమారుడు దొంతరబోయిన పవన్ (17) ఇంట్లో ఒంటరిగా ఉంటూ స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలో 10వ తరగతి చదువుతున్నాడు. ఇటీవల దంపతుల మధ్య జరిగిన గొడవల కారణంగా సోదరి తల్లిగారింటికి వచ్చింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన పవన్ శనివారం సోదరి ఇంట్లో లేని సమయంలో ఉరేసుకున్నాడు. తిరిగి ఇంటికి వచ్చిన సోదరి ఈ విషయాన్ని గుర్తించి ఇరుగుపొరుగు వారికి చెప్పింది. వారు వచ్చి పరిశీలించే సరికి అప్పటికే పవన్ మృతిచెంది ఉన్నాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందలేదు.

కారు బోల్తా.. ఐదుగురికి గాయాలు

చింతపల్లి : హైదరాబాద్ – నాగార్జున సాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని వింజమూరు గ్రామపంచాయతీలోని దేవులతండా సమీపంలో శనివారం కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన వెంకటేశ్, శ్రావణి, సాహిద్, ఖాసిన్‌బి, యాగవేందర్‌సింగ్ సాగర్ వెళ్తున్నారు. వింజమూరు వద్దకు రాగానే కారు అదుపు తప్పి బోల్తా కొట్టడంతో కారులో ఉన్న ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

చింతపల్లి : రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన శుక్రవారం అర్ధరాత్రి మండలంలో చోటు చేసుకుంది. ఎస్‌ఐ నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్–నాగార్జున సాగర్ ప్రధాన ర హదారిపై మండలంలోని వింజమూరు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి వయసు సుమారు 40 సంవత్సరాలు ఉండొచ్చని పేర్కొంటున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

సూర్యాపేటరూరల్ : అక్రమంగా నిల్వ ఉంచిన పీడీఎస్ బియ్యాన్ని శనివారం పోలీసులు పట్టుకున్నారు. సూర్యాపేటరూరల్ ఎస్‌ఐ జి.శ్రీనువాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నూతన్‌కల్ మండలం సోమ్లాతండాకు చెందిన గుగులోతు లింగా ఆలియాస్ నాగు పదేళ్ల క్రితం సూర్యాపేట మండలం గాంధీనగర్ గ్రామ ఆవాసం బాషనాయక్‌తండాకు వచ్చి స్థిరపడ్డాడు. ఉపాధి నిమిత్తం గ్రామాల్లో నూకలకు ఉప్పు విక్రయిస్తూ జీవనోపాధి పొందేవాడు. కాగా ఉప్పు వ్యాపారంలో లాభం ఎక్కువగా లేకపోవడంతో కొంత కాలంగా గ్రామాల్లో రూ.5కు రేషన్ బియ్యం ప్రజల వద్ద కొనుగోలు చేస్తూ రూ.10 కి విక్రయిస్తున్నాడు. కొనుగోలు చేసిన బియ్యం నిల్వ చేసేందుకు గాను యండ్లపల్లి గ్రామంలో ఉగ్గ రాముల ఇంట్లో ఓ గది అద్దెకు తీసుకున్నాడు. రేషన్ బియ్యం నిల్వ చేసిన సమాచారం తెలియడంతో పోలీసులు యండ్లపల్లిలో ఉగ్గ రాములు ఇంట్లో సోదాలు చేయగా 55 క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వ ఉన్నాయి. రేషన్ బియ్యం సీజ్ చేయడంతో పాటు బియ్యం కొనుగోలు చేసిన నిందితుడు గుగులోతు లింగా ఆలియాస్ నాగును అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్‌ఐ తెలిపారు. బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులకు అప్పగించామన్నారు. లింగా గతంలోనూ 40 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను మిర్యాలగూడెంకు చెందిన వ్యాపారి రమణకు విక్రయించారని తెలిపారు.

రెండెకరాలు.. రెండు హత్యలు

వీడిన జంట హత్యల కేసు మిస్టరీ

- బంధువులే నిందితులు
- ఏడుగురి అరెస్ట్, రిమాండ్

కనగల్:

రెండెకరాల భూమి రెండు కుటుంబాల్లో చిచ్చురేపింది.. నివురుగప్పిన నిప్పులా మారిన పాతకక్షలు భగ్గుమని చివరకు ఇద్దరి ప్రాణాలను బలిగొన్నాయి.. కనగల్ మండలంలో ఇటీవల చోటు చేసుకున్న జంట హత్యల కేసు మిస్టరీని పోలీసులు ఛేదించారు. బంధువులే ఘాతుకానికి ఒడగట్టినట్టు పోలీసుల విచారణలో తేలింది. దారుణానికి పాల్పడిన ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అంతకుముందు కనగల్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చండూర్ సీఐ రమేశ్‌కుమార్ కేసు వివరాలు వెల్లడించారు.

బతుకుదెరువు కోసం..

చండూరు మండలం నెర్మట నుంచి దశాబ్దం క్రితం యాదయ్య తన భార్య ముగ్గురు కొడుకులతో కలిసి కురంపల్లికి వచ్చాడు. యాదయ్య భార్య యాదమ్మ అమ్మమ్మ ఊరు కావడంతో మేనమామలు పాండరయ్యతో పాటు మరో ముగ్గురు మామల దాపులో ఉంటున్నారు. ఈ క్రమంలో పాండయ్య పెద్ద కొడుకు అక్కలయ్య కులాంతర వివాహం చేసుకున్నాడు. భార్యభర్తల మధ్య గొడవలు రావడంతో పాండరయ్య 2.5 ఎకరాల భూమిని కోడలు పేరిట రిజిస్ట్రేషన్ చేశాడు. ఒకవేళ విడాకులు తీసుకుని వెళ్లిపోతే భూమి పాండరయ్య కుటుంబానికి చెందే విధంగా ఒప్పందం చేసుకున్నారు. కోడలు విడాకులు తీసుకుని వెళ్లిపోగా ఆమె పేరున ఉన్న భూమిని యాదయ్య కొనుగోలు చేయడంతో ఐదేళ్లుగా రెండు కుటుంబాల్లో వివాదం సాగుతోంది.



కనగల్: కేసు వివరాలు వెల్లడిస్తున్న సీఐ రమేశ్‌కుమార్

కొడుకును కొట్టారని..

తమ భూమిని ఏ విధంగా కొనుగోలు చేశారని పాండరయ్య పెద్ద కుమారుడు అక్కలయ్య ఇటీవల యాదయ్య అతడిని కుమారులు దాసరి ఆంజనేయులు, అన్నమయ్యను నిలదీశాడు. దీంతో వారు అక్కలయ్యను చావబాదారు. విషయం తెలుసుకున్న పాండరి తమ భూమిని అక్రమంగా కొనుగోలు చేయడమే కాకుండా కుమారుడిని కొట్టారని కక్ష పెంచుకున్నాడు.

అదును చూసి..

యాదయ్య కుమారులు ఒంటరిగా ఎక్కడ దొరుకుతారని పాండరి అదును కోసం చూడసాగాడు. ఈ నేపథ్యంలోనే ఈ నెల 22న వ్యవసాయ భూమి వద్దకు వచ్చిన దాసరి ఆంజనేయులు, అన్నమయ్యను అప్పటికే అక్కడ మాటు వేసిన దోటి పాండరయ్యతోపాటు ఆయన కొడుకులు అక్కలయ్య, మల్లేశ్, పాండరయ్య తమ్ముడైన వెంకటేశం ఆయన ముగ్గురు కొడుకులు సైదులు, భరత్, కిరణ్‌లు మారణాయుధాలతో దారుణంగా నరికి చంపారు. భూ వివాదంతోనే హత్యలు చోటుచేసుకున్నాయన్న కోణంలో పోలీసులు విచారణ జరిపారు. అప్పటికే పరారీలో ఉన్న పాండరిపై అతడి కుటుంబ సభ్యులను అనుమానించారు. శనివారం రేగట్టెలు ఉన్నారన్న సమచారం మేరకు వెళ్లి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించారని సీఐ వివరించారు. ఏడుగురు నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచినట్టు సీఐ తెలిపారు. సమావేశంలో ఎస్సై డి. నర్సింహులు, రాజు, మధు, వెంకటయ్య, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

వాతావరణం

రానున్న 24 గంటల్లో విదర్భ, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్షిణ ఉత్తరప్రదేశ్‌తోపాటు పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ, ఉత్తరాంధ్ర, ఉత్తరాఖండ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్, తూర్పు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఒడిశాలో మోస్తరు వర్షం కురుస్తుంది. పశ్చిమ రాజస్తాన్, దక్షిణ తమిళనాడులో చిరుజల్లులు కురుస్తాయి.

గ్రేటర్‌లో వాతావరణం

గరిష్టం కనిష్టం

32.4°/25.2°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	32.8	26.5
కోల్‌కతా	34.4	27.2
బెంగళూరు	28.5	20.8
ముంబై	29.2	24.2
చెన్నై	34.9	26.0

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
చిత్తూరు	35.5/26.0	విశాఖపట్నం	32.4/27.0
తిరుపతి	35.5/26.0	గుంటూరు	32.4/25.2
ఒంగోలు	34.9/25.7	కర్నూలు	32.1/24.0
నెల్లూరు	34.4/26.4	ఆదిలాబాద్	31.6/20.8
శ్రీకాకుళం	33.9/26.6	ఏలూరు	31.5/25.7
విజయనగరం	33.9/26.6	రాజమండ్రి	31.5/25.7
కాకినాడ	33.4/26.1	తాడేపల్లిగూడెం	31.5/25.7
నల్లగొండ	33.4/23.2	కరీంనగర్	31.4/25.0
కడప	33.3/23.0	మెదక్	31.2/20.6
అనంతపురం	33.2/23.6	మహబూబ్‌నగర్	30.1/22.6
విజయవాడ	32.6/25.2	నిజామాబాద్	29.9/23.4
వరంగల్	32.6/24.5	హైదరాబాద్	29.5/21.1
ఖమ్మం	32.6/20.2	రంగారెడ్డి	29.5/21.1

బుల్లితెర

W

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 సత్యవాక్యం
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 కాకినాడ ఎలక్షన్
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 కాకినాడ ఎలక్షన్
ఉ.11.30 కాకినాడ ఎలక్షన్
మ.02.30 కెరీర్ ప్లస్
సా.04.30 కాకినాడ ఎలక్షన్
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 జనపథం
సా.06.30 పండగ వేళ
రా.07.30 స్టార్ స్టార్
రా.08.00 మనసులో మాట
రా.09.00 న్యూస్ 360
రా.10.30 సదరన్ స్పైస్


టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 రొమాన్స్
మ.12.00 కొండవీటి దొంగ
మ.03.00 సత్యమేవ జయతే
సా.06.00 ఏవండీ ఆవిడ వచ్చింది
రా.09.00 సందడి



మూవీస్ నౌ
ఉ.08.00 రిచ్చీ రిచ్
ఉ.10.00 డెత్ రేస్
మ.02.55 యాంట్-మ్యాన్
సా.09.00 క్యాసినో రాయల్
రా.11.55 క్లిఫ్‌హ్యాంగర్




హెచ్‌బీవో
ఉ.07.34 పాన్
ఉ.09.21 కుంగ్‌ఫు పాండా 2
మ.01.00 ద కంజ్యూరింగ్ 2
సా.05.08 సూసైడ్ స్క్వాడ్
రా.11.00 10,000 బి.సి.



స్టార్ మూవీస్
ఉ.06.01 టెర్మినేటర్ సాల్వేషన్
ఉ.10.18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్
మ.02.57 ఫెంటాస్టిక్ ఫోర్
రా.07.02 అనకొండ 3
రా.09.00 టైటానిక్



మా మూవీస్
ఉ.07.00 ఓం
ఉ.09.30 సత్యం
మ.03.00 అందాల రాక్షసి
సా.05.00 ఈగ
రా.10.30 మహేశ్



జీ సినిమా
ఉ.07.21 జర్నీ బాంబే టు గోవా
ఉ.10.35 హ్యాపీ న్యూ ఇయర్
మ.02.31 వివాహ్
సా.06.04 ధమాల్
రా.09.00 ఫిర్ హెరా ఫెరీ

తిరుమల సమాచారం

తిరుమలలో శనివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండి క్యూ వెలుపలకు వెళ్లింది. సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –ఖాళీ లేవు
రూ.50 గదులు –ఖాళీ లేవు
రూ.100 గదులు–ఖాళీ లేవు
రూ.500 గదులు–ఖాళీ లేవు

సేవలు
సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం –ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం –ఖాళీ లేవు



యాదాద్రి సమాచారం

- ఉదయం 4 గంటల నుంచి ఆలయం తెరుస్తారు.
- ఉదయం 4గంటల నుంచి 4:30 గంటల వరకు స్వామి అమ్మవార్లకు సుప్రభాతం.
- ఉదయం 4:30 గంటల నుంచి 5:00 గంటల వరకు బాలబోగం.
- ఉదయం 5:00 గంటల నుంచి 6:00 గంటల వరకు స్వామి అమ్మవార్లకు అభిషేకం.
- ఉదయం 6:00 గంటల నుంచి 7:15 గంటల వరకు సహస్రనామార్చన, ఆరాధన.
- ఉదయం 7:15 గంటల నుంచి మధ్యాహ్నం 12:00గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు ప్రారంభం.
- మధ్యాహ్నం 12:00గంటల నుంచి 12:30గంటల వరకు స్వామి అమ్మవార్లకు నివేదన.
- మధ్యాహ్నం 12:30 గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- మధ్యాహ్నం 3:00 గంటల నుంచి 4 :00 గంటల వరకు ఆలయం మూసివేత.
- సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ధర్మ , ఉభయ దర్శనాలు ప్రారంభం.
- రాత్రి 7:00 గంటల నుంచి రాత్రి 8:15 గంటల వరకు ఆరాధన, సహస్రనామార్చనలు.
- రాత్రి 8:15 గంటల నుంచి 9గంటల వరకు ధర్మ, ఉభయ దర్శనాలు.
- రాత్రి 9గంటల నుంచి 9:30 గంటల వరకు పవళింపు సేవ, దర్శనాలు నిలిపివేత.
- రాత్రి 9:30 గంటల నుంచి 10గంటల వరకు ద్వార భంధనం, ఆలయం మూసివేత.
- **విశేషాలు** : ఉదయం 8:30 గంటల నుంచి 10గంటల వరకు సుదర్శన హోమం , 10గంటల నుంచి 12గంటల వరకు స్వామి అమ్మవార్ల నిత్య కల్యాణం.



చేనేత కళ అద్భుతం



మగ్గాలను పరిశీలిస్తున్న విదేశీ ప్రతినిధులు



వినాయక విగ్రహం వద్ద ఫొటో దిగుతున్న విదేశీయులు

- విదేశీ అధికారుల కితాబు
- పోచంపల్లిలో చేనేత వస్త్రాల పరిశీలన

భూదాన్‌పోచంపల్లి(భువనగిరి) : ప్రాచీన సంప్రదాయ చేనేత కళ అద్భుతంగా ఉందని విదేశీ ప్రతినిధులు కొనియాడారు. హైదరాబాద్‌లో జరుగుతున్న '24వ, కాంగ్రెస్ అండ్ జనరల్ అసెంబ్లీ ఆఫ్ ది ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ క్రిస్టలోగ్రఫీ' అంతర్జాతీయ సదస్సుకు హాజరైన యూరోపియన్ దేశాలకు చెందిన 39 మంది శాస్త్రవేత్తలు, అధికారులు, ప్రొఫెసర్ల బృందం శనివారం పోచంపల్లిని సందర్శించింది. స్థానిక టూరిజం పార్క్, చేనేత గృహాలను సందర్శించారు. మగ్గాలు, వాటిపై తయారవుతున్న చేనేత వస్త్రాలను పరిశీలించి చేనేత కార్మికుల కళా నైపుణ్యాలను కొనియాడారు. అలాగే భూదానోద్యమ చరిత్ర ఫొటో గ్యాలరీ, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. చేనేత గృహాలను సందర్శించి కార్మికుల జీవన స్థితిగతులు, ప్రభుత్వ పథకాలు, గిట్టుబాటు, మార్కెటింగ్ తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వినోబాబావే మందిరం వద్ద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద ఫొటోలు దిగి సందడి చేశారు. వినాయక పండుగ విశిష్టతను తెలుసుకొని అబ్బురపడ్డారు. వీరికి టూరిస్ట్ గైడ్‌లు వెంకట్, సురేశ్ మార్గదర్శకం చేశారు.


పర్యావరణ పరిరక్షణకు కృషి

- మంత్రి జగదీశ్‌రెడ్డి
- సూర్యాపేట మున్సిపల్ పాలకవర్గానికి అభినందన



మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

తాళ్లగడ్డ (సూర్యాపేట) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేస్తోందని రాష్ట్ర విద్యుత్, ఎస్సీ కులాల అభివృద్ధిశాఖా మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 74 మట్టి విగ్రహాలను అన్ని వార్డులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై విగ్రహాలను పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను నిలబెట్టే విధంగా పనిచేస్తూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. అంతే కాకుండా అన్ని పండుగలకు ప్రభుత్వం సమాన ప్రాధాన్యత నిస్తుందన్నారు. మూడేళ్ల నుంచి మున్సిపాలిటీ నిధులతో మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక, కమిషనర్ వడ్డె సురేందర్, మార్కెట్ చైర్మన్ వైవీ, వైస్ చైర్‌పర్సన్ నేరెళ్ల లక్ష్మి, కౌన్సిలర్లు వర్లెల్లి శ్రీహరి, ఆకుల లవకుశ, గండూరి పావని, బైరు దుర్గయ్యగౌడ్, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




చికెన్ (సుగుణ)

స్కిన్	స్కిన్‌లెస్
రూ.140	రూ.160

భవిష్యం

మేషం: పనుల్లో ముందడుగు. ఆస్తిలాభం. కార్యజయం. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. వాహనయోగం. వ్యాపారవృద్ధి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.

వృషభం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభకార్యాలకు హాజరవుతారు. ఆలయ సందర్శనం. విందువినోదాలు. కుటుంబ సభ్యులతో సఖ్యత. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.



మిథునం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆస్తి వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒత్తిడులు.

కర్కాటకం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో ఆటంకాలు. వ్యయప్రయాసలు. బంధువిరోధాలు. అనారోగ్యం. వ్యాపారాలు నిరాశ. ఉద్యోగులకు పనిభారం.

సింహం: నూతన పరిచయాలు. సంఘంలో గౌరవం. వస్తు, వస్త్రలాభాలు. చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు మంచి గుర్తింపు.

కన్య: వ్యయప్రయాసలు. బంధుమిత్రులతో వివాదాలు. అనుకోని ప్రయాణాలు. ఇంటాబయటా చికాకులు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

తుల: దూరపు బంధువుల కలయిక. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం. భూములు, వాహనాలు కొంటారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల మార్పులు.

వృశ్చికం: వ్యవహారాలలో ఆటంకాలు. ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపార, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. విందువినోదాలు. కార్యజయం. గత సంఘటనలు గుర్తుకు వస్తాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి.

మకరం: ఇంటర్వ్యూలు రాగలవు. ఆస్తి వివాదాల పరిష్కారం. శుభవార్తలు. కుటుంబసభ్యులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కుంభం: రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో నిరాశ తప్పకపోవచ్చు.

మీనం: వ్యవహారాలలో అవరోధాలు. ధనవ్యయం. బంధువులతో తగాదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి. ఉద్యోగులకు కొద్దిపాటి చికాకులు.

– సింహంభట్ల సుబ్బారావు

న్యూ ట్రెండ్




డిజిటల్ కార్డుతో ప్రసారాలు వచ్చే టీవీ

ఎలక్ట్రానిక్ రంగంలో రోజురోజుకూ నూతన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఇందులో భాగంగా కేబుల్, డిష్‌తో సంబంధం లేకుండా డిజిటల్ కార్డుతోనే ప్రసారాలు జరిగే టీవీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చింది. భువనగిరి పట్టణంలో ఇవి అందుబాటులో ఉన్నాయి. దీని ధర రూ.35 వేల వరకు ఉంది. -భువనగిరి

జ్ఞాపకం

రాక్ క్లైంబింగ్‌లో శిక్షణ పొందేందుకు తెలంగాణలోని పది జిల్లాల నుంచి భువనగిరి ఖిలాకు వచ్చారు. విరామ సమయంలో ఇలా సెల్ఫీ తీసుకుంటూ తమతో పాటు ఖిలాను కెమెరాలో బంధించారు. -భువనగిరి


సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు, నిర్వాహకులు

వ్యాపార అడ్డా

వాణిజ్య, వ్యాపార కేంద్రంగా 'గంజ్'

- 1940లో ఏర్పాటు
- 77 ఏళ్లుగా కొనసాగుతున్న యార్డ్
- వందలాది మందికి ఉపాధి

గంజ్.. ఈ పేరు విన గానే ప్రతి ఒక్కరికీ వెంటనే గుర్తుకొస్తుంది ప్రముఖ వాణిజ్య కేంద్రమని. నిజాం కాలం నాడు ఏర్పాటు చేసిన ఈ మార్కెట్ యార్డ్ 77 ఏళ్లుగా సేవలందిస్తూనే ఉంది. నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటైన ఈ యార్డుకు నిత్యం వందలాది మంది రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులు తీసుకువచ్చి విక్రయిస్తుంటారు. అంతేకాకుండా వందలాది మంది ఉపాధి పొందుతున్నారు.

భువనగిరి : జిల్లా కేంద్రంలోని గంజ్ మార్కెట్ యార్డ్ వ్యాపార, వాణిజ్య సముదాయానికి పెట్టింది పేరు. అన్ని రకాల వస్తువులు విక్రయించడంతో పాటు రైతులు పండించిన వరి, పుప్పు, నూనె ధాన్యాలు ఈ మార్కెట్ యార్డ్‌లో విక్రయిస్తుంటారు. అంతేకాకుండా భువనగిరి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన కిరాణా వ్యాపారులు ఇక్కడి నుంచి వస్తువులను దిగుమతి చేసుకుంటారు. గంజ్ మార్కెట్ 1940లో ఏర్పడింది. మొదట్లో హిమాయత్ గంజ్ యార్డ్‌తో పిలిచేవారు. కాలక్రమేణా గంజ్‌గా మారిపోయింది. గంజ్ అంటే ఉర్దూ బాషలో వ్యాపార సముదాయం అని అర్థం. ఒకప్పుడు ఇక్కడికి భువనగిరి, ఆలేరు నుంచే కాకుండా నల్లగొండ, మిర్యాలగూడ, నకిరేకల్, సూర్యాపేట ప్రాంతాల నుంచి రైతులు తాము పండించిన పంట ఉత్పత్తులను ఎడ్లబండ్ల ద్వారా ఇక్కడికి తీసుకవచ్చి అమ్ముకునేవారు.

క్రయవిక్రయాలకు కేంద్రం

నాలుగు ఎకరాల స్థలంలో ఏర్పాటు చేసిన గంజ్ యార్డ్‌కు నిత్యం 1000 నుంచి 1500 వరకు రైతులు ధాన్యం తెస్తుంటారు. వరి, కందులు, ఆముదాలు, ఉలువలు, పెసళ్లు, వేరుశనగ, బొబ్బర్లు తదితర పంట ఉత్పత్తులను ఇక్కడకు తీసుకువస్తారు. సమీపంలోనే రైల్వే స్టేషన్ ఉండడంతో ఒకప్పుడు ఆముదాల నూనె తయారు చేసి ముంబయికి ఎగుమతి చేసేవారు. ఈ యార్డులో 500 మంది హమాలీలు, 50 మహిళలతో పాటు వాహనదారులకు సైతం ఉపాధి లభిస్తుంది. ప్రస్తుతం ఇక్కడ ధాన్యం కోనుగోళ్లతో పాటు కిరాణం, ఎరువులు, బియ్యం, ట్రాన్స్‌పోర్టు వ్యాపారాలు ఎక్కువగా సాగుతున్నాయి.


భువనగిరిలోని గంజ్ మార్కెట్ యార్డ్

గంజ్ అభివృద్ధిలో వర్తక సంఘం పాత్ర

గంజ్ మార్కెట్ యార్డ్ అభివృద్ధిలో వర్తక సంఘం పాత్ర కీలకమైంది. 1940లో ఈ సంఘానికి మొదటి అధ్యక్షుడిగా రామ్ దయాల్ సేట్ పని చేశాడు. ఇతడు అధ్యక్షుడిగా ఉన్నప్పుడే వర్తక సంఘం ఆధ్వర్యంలో మార్కెట్‌కు వచ్చే రైతులు విశ్రాంతి తీసుకోవడానికి శ్రీ మహాలక్ష్మి ధర్మశాల నిర్మించారు. అలాగే గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం, గాంధీ పార్క్, హన్మాన్‌వాడలో శ్రీ లక్ష్మీ నారాయణ దేవాలయం నిర్మించారు.

నిజాం కాలం నుంచి..



గంజ్ మార్కెట్ యార్డ్ నిజాం కాలంలో ఏర్పడింది. ఇక్కడ ధాన్యాలను విక్రయించడంతో పాటు వస్తువులను కోనుగోలు చేసేందుకు నిత్యం వేలాది మంది రైతులు, వినియోగదారులు వస్తుంటారు. 1975 వరకు గంజ్ యార్డ్ ఒక వెలుగు వెలిగింది. ఆ తర్వాత మార్కెట్లు విస్తరిస్తుండడంతో వ్యాపారాలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఇక్కడ ఎంతో మందికి ఉపాధి లభిస్తుంది.

-ఎం. అనీస్ ఉర్ రహమాన్ చిష్తి, కమీషన్ మర్చంట్ వర్తక సంఘం అధ్యక్షుడు

PUBLIC DEMOND

కోతులను తరలించాలి

కోతులతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇళ్ల నుంచి బయటికి రాలేకపోతున్నాం. ఇళ్లలో ఉన్న ఆహార వస్తువులను ఎత్తుకెళ్తున్నాయి. దీంతో మళ్లీ సరుకులను కొనుగోలు చేయకతప్పడం లేదు. మున్సిపల్ అధికారులు స్పందించి పట్టణం నుంచి కోతులను తరలించారు.



-సలావుద్దీన్

బస్సులను సమయానికి నడపాలి


బస్సులు సమయానికి నడపకపోవడంతో సుదూర ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు భువనగిరి బస్టాండ్‌లో గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. కొన్నిసార్లు చీకటి పడుతుండడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. నిర్ణయించిన సమయానికి బస్సులు వచ్చే విధంగా చూడాలి.



-భువనగిరి వేదేశ్వర్

తనిఖీలు నిర్వహించాలి

హోటళ్లు, దుకాణాల్లో తినుబండారాలు కలుషితమవుతున్నాయి. అపరిశుభ్రత ప్రదేశాల్లో తయారు చేసిన ఆహారం తినడంతో ఎంతోమంది అనారోగ్యానికి గురవుతున్నారు. హోటళ్ల నిర్వహణ ముప్పుగా మారింది. సబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.



-కాచరాజు జయప్రకాశ్

త్రోబాల్ టీం ఇండియా కెప్టెన్‌గా జాన్‌రెడ్డి



ఆత్మకూరు/ మోత్కూరు: మలేషియాలో ఈనెల 28 నుంచి 31 వరకు జరిగే ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీల్లో ఇండియా త్రోబాల్ టీం కెప్టెన్‌గా యాదాద్రిభువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన డి.జాన్‌రెడ్డి ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో జరిగే జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఎన్నో బహుమతులు గెలుపొందానని తెలిపారు. శ్రీలంకలో జరిగే ఏషియన్ త్రోబాల్ చాంపియన్ షిప్‌లో పాల్గొని బంగారు పథకం గెలుపొందడం జరిగిందని తెలిపారు.

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు బ్యాంక్ అకౌంట్ల ద్వా రా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో

టైలరింగ్ కోర్సులో శిక్షణ

సాక్షి మైత్రి మహిళ

'సాక్షి' మైత్రి మహిళ ఆధ్వర్యంలో ఈనెల 30వ తేదీ నుంచి టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్లు అందజేయనున్నట్టు వెల్లడించారు.

శిక్షణలో నేర్పించే అంశాలు..

బేసిక్స్‌లో..
మెథడ్స్ ఆఫ్ కటింగ్, మెథడ్స్ ఆఫ్ స్టిచింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, శారీ పెటికోట్స్.

బ్లౌజెస్‌లో..
రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేర్ నెక్, హైనెక్, బ్యాక్‌ఓపెన్, కాలర్‌నెక్, ప్యాచ్ వర్క్, బోట్‌నెక్, ప్రిన్సెస్‌కట్ బ్లౌజెస్.

డ్రెస్సెస్‌లో..
స్మాల్ అంబ్రెల్లా టాప్, ఫిష్ అంబ్రెల్లా టాప్, సెమీ గౌన్, సెమీ అండ్ ఫుల్ పాటియాలా.

శిక్షణ తేదీలు
30.8.17 నుంచి 27.9.17 వరకు.. (25 రోజులు)
ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు

రిజిస్ట్రేషన్ తేదీలు
24.8.17 నుంచి 29.8.17 వరకు.
ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు..

ఫీజు : 2,000

రిజిస్ట్రేషన్లు, శిక్షణ స్థలం : అనూ బ్యూటీపార్లర్, రవీంద్రనగర్, వినాయక టెంపుల్ దగ్గర, నల్లగొండ.

వివరాలకు : సెల్ : 7730881499 నంబర్‌ను సంప్రదించగలరు.

ఆటలో మెళకువలు పాటిస్తే.. విజయం మనదే



విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డెవిడ్

యాదగిరిగుట్ట: క్రీడల్లో మెలుకువలు పాటిస్తే విజయం మనదే అవుతుందని అంతర్జాతీయ రగ్బీ కోచ్‌లు డెవిడ్ (స్కాట్‌ల్యాండ్), అలియాన్ (ఆస్ట్రేలియా) అన్నారు. శనివారం యాదగిరిగుట్టలో యాదాద్రి స్పోర్ట్స్‌క్లబ్, తెలంగాణ రగ్బీ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఇండియాలో రగ్బీ క్రీడను బలోపేతం చేయడానికి గ్రామీణ స్థాయి క్రీడకారులకు శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో రగ్బీ క్రీడకు ఎంతో ప్రాధాన్యత ఉందని, ఆలాంటి క్రీడలను ఆడాలంటే ఎంతో మంది భయపడుతారని తెలిపారు. ఆ భయాన్ని పొగ్గొటడానికే హైదరాబాద్, కర్నూర్‌లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్‌ఐ లింగయ్యాయాదవ్, ఎస్‌ఐ-2 నాగిరెడ్డి, కేసరి యువజన సంఘం అధ్యక్షుడు రేగు బాలనర్సయ్య మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలతో పాటు ఇలాంటి క్రీడలను ఆడడానికి క్రీడకారులు ముందుకు రావాలన్నారు. ఈ ఒక్క రోజు శిక్షణలో పట్టణంలో ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు 2000కు పైగానే పాల్గొని మెలుకువలు నేర్చుకున్నారు. యాదాద్రి స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు బీబీనగరం లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీఆర్‌ఏ జాయింట్ సెక్రటరీ శేషు, సభ్యులు ముఖేష్, అజయ్, ఇండియన్ సీనియర్ ప్లేయర్ వెంకట్, యాత్ర స్వచ్ఛంధ సంస్థ కన్వీనర్ సుర్పంగ శివలింగం, ఆయా స్కూల్స్ ప్రిన్సిపాల్స్ రాంరెడ్డి, రమాదేవి, పీఈటీలు పరశురాములు, హేమలత, నరేష్, రమ్య, ప్రేమలత, సౌజన్య, కరాటే కోచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

చట్టాలను అధ్యయనం చేయాలి

నల్లగొండ లీగల్



జ్యోతి వెలిగించి శిక్షణ శిబిరాన్ని ప్రారంభిస్తున్న జిల్లా జడ్జి తిరుమల్‌రావు

న్యాయవాదులు నిరంతరం చట్టాలను అధ్యయనం చేస్తూ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా జడ్జి డి.తిరుమలరావు అన్నారు. రాష్ట్ర న్యాయసేవాధి కారసంస్థ సహకారంతో జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్యానల్ న్యాయవాదులకు నిర్వహిస్తున్న రెండు రోజుల శిక్షణ శిబిరాన్ని శనివారం ఉదయం ఆయన నల్లగొండలోని న్యాయసేవా సదన్‌లో ప్రారంభించి మాట్లాడారు. రోజు రోజుకూ కొత్త కొత్త చట్టాలు వస్తున్నాయని, ఆ చట్టాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. వివిద కోర్టుల తీర్పులను, న్యాయనిపుణుల అభిప్రాయాలను నిరంతరం తేల్చుకోవాలన్నారు. కక్షిదారులకు సత్వర న్యాయం, అందించేందుకు ప్యానల్ న్యాయవాదులు కృషిచేయలన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ వర్కుషాప్‌లో న్యాయమూర్తులు సి.పి.విందేశ్వరి, కె.రాణి, న్యాయనిపుణులు ఎస్.నంద, జి.నారాయణ, నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కె.ఉమామహేశ్వర్, జి. శ్రీనివాసచక్రవర్తి, న్యాయవాదులు మి ర్యాల లెనిన్‌బాబు, ఎన్.భీమార్జున్‌రెడ్డి, పెరుమాళ్ల శేఖర్, యామినిదేవి, ప్రగతి, మంద నగేష్, డి.నర్సాజి, తదితరులు ఉన్నారు.

సాంకేతిక విద్యపై దృష్టిసారించాలి

మిర్యాలగూడ రూరల్ : సాంప్రదాయ విద్యావిధానం వీడి సాంకేంతిక విద్యపై విద్యార్థులు దృష్టి సారించాలని ప్రజా సైన్స్ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు మువ్వరామారావు సూచించారు. శనివారం మండలం పరిధిలోని తుంగపహాడ్ మోడల్ స్కూల్ ల్లో ప్రజా సైన్స్ వేదికను నిర్వహించి విద్యార్థులకు మూఢ నమ్మకాలు-నిజాలు శాస్త్రీయ అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముహుర్తాలు, జాతకాలు మనిషి జీవితాన్ని మార్చలేవని అన్నారు. ఏ ముహూర్తం చూసుకుని ప్రకృతిలోని స్యూర్య రశ్మి గాలి ప్రసరిస్తుందని విద్యార్థులను ప్రశ్నించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కందుకూరి సుదర్శన్, కిరణ్, కవిత, యాదగిరి పాల్గొన్నారు.



‘మట్టి వినాయక విగ్రహాలను పూజించండి.. పర్యావరణాన్ని కాపాడండి’ అనే పర్యావరణవేత్తలు, సామాజికవేత్తలు సూచించిన మాటలను వారు ఆదర్శంగా తీసుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన విగ్రహాలకు చరమ గీతం పాడి మట్టి విగ్రహాల తయారీకి ముందుకొచ్చారు. ఏళ్ల తరబడి ప్రతి వినాయక నవరాత్రి ఉత్సవాలకు ఎకో గణేశ్ విగ్రహాలనే ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న పర్యావరణ మిత్రులపై ఈ వారం వీకెండ్ స్పెషల్.

మట్టి గణేశ్ విగ్రహాల ప్రతిష్ఠకే జై..

- పర్యావరణం పరిరక్షణ, నీటి కాలుష్యాన్ని అరికడుతున్న మిత్రులు
- చెరువు మట్టిని ఉపయోగించి తామే స్వయంగా తయారీ
- ఆదర్శంగా నిలుస్తున్న ఉమ్మడి జిల్లాలోని యువత



ఎకో..దంతుడు

సూపర్.. చారి బ్రదర్స్

కోదాడ :

వచ్చిన పనిని, చేస్తున్న వ్యాపారాలను వదులకుని పర్యావరణ హితం కోరి సోదరులు పురుషోత్తమాచారి, పరిపూర్ణచారి కోదాడలో ప్రారంభించిన విశ్వకర్మ మట్టి విగ్రహాల తయారీ కేంద్రం.. నేడు పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగింది. పర్యావరణ ప్రేమికులు కూడా ఈ కేంద్రాన్ని ఆదరిస్తుండడంతో నేడు వారు వందల సంఖ్యలో ఎకో ఫ్రెండ్లీ (మట్టి) వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు. సంవత్సరంలో దాదాపు 8 నెలల నుంచి వారు ఈ విగ్రహాల తయారీలో నిమగ్నం అవుతున్నారు. అడుగు నుంచి 15 అడుగుల మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. స్వయం ఉపాధి పొందడంతో పాటు పర్యావరణ హితమైన గణపతులను తయారు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

కలెక్టర్ ఫిదా..


మట్టి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఇటీవల సూర్యాపేట కలెక్టర్ సురేంద్రమోహన్ సందర్శించారు. ఎకో ఫ్రెండ్లీ విగ్రహాలను చూసి ఆయన ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఉచితంగా పంపిణీ చేయడానికి ఆయనే స్వయంగా 70 విగ్రహాలు కొనుగోలు చేశారు. వచ్చే సంవత్సరం విగ్రహాల తయారీకి స్థలంతో పాటు కొంత ప్రోత్సాహం కూడా అందిస్తామని ఆయన వారికి హామీ కూడా ఇచ్చారు. దీంతో వారికి మరింత ధైర్యం వచ్చింది.

కష్టపడి చేస్తున్నాం



మా పనులు వదులుకుని దాదాపు 8 నెలలుగా కష్టపడితే 100 విగ్రహాలు తయారు చేయగలిగాం. మార్కెట్‌లో రేట్లు కూడా తక్కువగానే నిర్ణయించాము. లాభాలు లేవు. కానీ మా కుటుంబం బతుకుతుంది. ప్రభుత్వం, ప్రజల నుంచి ఆదరణ లభిస్తే మరిన్ని విగ్రహాలు తయారు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం.

- పురుషోత్తమాచారి



కోదాడలో చారి బ్రదర్స్ తయారు చేసిన మట్టి విగ్రహాలు

ఎనిమిదేళ్లుగా..

చిట్యాల (నకిరేకల్) :

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన మండలోజు వినయ్ ఐటీఐ పూర్తి చేసి ఓ పరిశ్రమలో ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో చేసిన రంగుల రంగుల వినాయక విగ్రహాలతో జరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని గుర్తించిన వినయ్ స్వయంగా ఎనిమిదేళ్లుగా మట్టితో తయారు చేసిన వినాయకుడి విగ్రహంతో నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నాడు. వినాయక ఉత్సవాలకు వారం రోజుల ముందుగానే గ్రామ శివారులోని చెరువు మట్టిని సేకరించి, కావాల్సిన విధంగా డిజైన్ చేసుకుని వినాయక విగ్రహాన్ని తయారు చేసుకుంటాడు. ఐదు అడుగులు ఎత్తు వరకు విగ్రహాలను తయారు చేసి ప్రకృతి రంగులనే ఉపయోగిస్తాడు. ఈ విగ్రహానికి గ్రామస్తులు సైతం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.



ప్రత్యేక అలంకరణలో మట్టి గణేశుడు

మట్టి విగ్రహాలతోనే మేలు



చెరువు మట్టితోనే ఎనిమిదేళ్లుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నా. ఈ ఏడాది కూడా మట్టితో విగ్రహాన్ని తయారు చేసి చూడడానికి అందంగా ఉండేందుకు ప్రకృతి రంగులు వేశా. అందరూ పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి. పర్యావరణానికి మేలు చేసిన వారమవుతాం.

- మండలోజు వినయ్, గుండ్రాంపల్లి, చిట్యాల మండలం

ఈ ఇద్దరు సోదరులు.. పర్యావరణ మిత్రులు

రాజాపేట (ఆలేరు) :

రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఇద్దరు సోదరులు కాసోజు సంపత్‌చారి, బ్రహ్మచారి ప్రతి ఏటా మట్టివినాయకుల తయారీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తున్నారు. తమ తండ్రి ద్వారా నేర్చుకున్న వినాయక విగ్రహాల ప్రతిమల తయారీని 30 ఏళ్ల నుంచి నేటికీ కొనసాగిస్తున్నారు. వినాయక చవితికి వారం రోజుల ముందు నుంచే నాణ్యమైన చెరువు మట్టిసేకరించి ఒక్క అడుగు ఉన్న సుమారు 100 నుంచి 200లకు పైగా వినాయకుల ప్రతిమలు తయారుచేసి విక్రయిస్తున్నారు. గ్రామంలో ఎక్కువ మంది ఈ మట్టివినాయకులనే వినియోగిస్తున్నారు. మట్టి విగ్రహాల ప్రాధాన్యతను తెలియజేస్తూ వారు పర్యావరణ పరిరక్షణ పాటుపడున్నారు.

మా నాన్న నుంచి నేర్చుకున్నాం..



మా నాన్న మట్టితో వినాయకుడి విగ్రహాలు తయారు చేస్తుండగా చూసి నేర్చుకున్నాం. నాటి నుంచి నేటివరకు మట్టితోనే వినాయకుడి విగ్రహ ప్రతిమలు తయారు చేస్తున్నాం. గ్రామస్తులు ఎక్కువగా మట్టి వినాయకులే వాడతారు. మట్టి వినాయకులకు పూజలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయి.

- కాసోజు సంపత్ కుమార్, మట్టివినాయకుల ప్రతిమల తయారీదాడుడు, రాజాపేట



రాజాపేటలో మట్టివినాయకుల ప్రతిమలు తయారు చేస్తున్న సోదరులు



సాక్షి
ఆదివారం I
ఆగస్టు I 27 I 2017
స్థానికం
8



నాని, శ్రీనివాస కాలనీ, నల్లగొండ



నీలా వంశీ, సూర్యాపేట



కె. రాము, తాటికోల్, నల్లగొండ జిల్లా

సెల్ఫీ.. with గణేశా..!



మిర్యాల గూడలో ప్రత్యేక అలంకరణలో మట్టి విగ్రహం



లక్ష్మీవెంకట్, చిర్మంచర్ల, సూర్యాపేట జిల్లా



ఎం. భద్రినాథ్, నేరేడుచర్ల, సూర్యాపేట జిల్లా



సంధ్య, సూర్యాపేట



కంభంపాటి సతీశ్, చిట్యాల, నల్లగొండ జిల్లా



పక్కవారు కష్టాల్లో ఉంటే పట్టించుకునేది మనిషితత్వం.. అదే మానవ మనుగడకు జీవనాధారమైన ప్రకృతికి విపత్తు కలుగుతుంటే చూస్తూ ఊరుకోమంటున్నారు.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పలువురు పర్యావరణ ప్రేమికులు. రసాయనాల జోలికి పోకుండా, పర్యావరణానికి మేలు చేసే మట్టి గణేశ్ విగ్రహాలను తామే స్వయంగా తయారు చేసుకుని పూజిస్తున్నారు. మట్టి గణేశా! మనసా స్మరామి అంటూ వినాయకుడితో సెల్ఫీ దిగారు.



ప్రీతమ్‌చంద్ర, రెడ్డికాలనీ



మునుగోటి రామకృష్ణ, గాంధీనగర్, నల్లగొండ



ఫ్రెండ్స్ యూత్, మామిళ్లగూడెం, మోతె, సూర్యాపేట జిల్లా



నేత యూత్ అసోసియేషన్, పద్మానగర్, నల్లగొండ



శ్రవణ్‌కుమార్, నార్కట్‌పల్లి, నల్లగొండ జిల్లా



వాకిటి నరేశ్, ఆమనగల్లు గ్రామం, వేములపల్లి మండలం, నల్లగొండ జిల్లా







బ్రాడ్స్ అసోసియేషన్, బోయవాడ, నల్లగొండ



పెరుమాళ్ల రజిత, సూర్యాపేట



వనపర్తి లాస్య, మిర్యాలగూడ



బి. అభిలాష్, నయానగర్, కోదాడ, సూర్యాపేట జిల్లా



వెంకటేశ్, నడిగూడెం, సూర్యాపేట జిల్లా

కొత్తపల్లి మమత, జూలూరు గ్రామం, భూదాన్ పోచంపల్లి మండలం యాదాద్రిభువనగిరి





, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా



వెంకటసాయికృష్ణ, నాగార్జున సాగర్, నల్లగొండ జిల్లా



లక్ష్మికళ, కోదాడ, సూర్యాపేట జిల్లా



పుష్పలత, మోత్కూరు, యాదాద్రిభువనగిరి జిల్లా



వడ్డెపల్లి మహాలక్ష్మి, నెహ్రూగంజ్, నల్లగొండ



శివకుమార్, దేవరకొండ



పర్యావరణం..
'హితసయోధ్య' అభిమతం



కోదాడ : పర్యావరణ హితానికి ఆ యువకులు చేస్తున్న కృషి ఎంతో అభినందించదగినది. ఐదేళ్లుగా స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి పట్టణ ప్రజలకు ఉచితంగా అందజేయడం వారి ప్రత్యేకత. కోదాడ పట్టణానికి చెందిన హిత సయోధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏటా మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నారు. ఈ సంవత్సరం కోదాడలోని అనంతగిరి రోడ్డులో, మున్సిపల్ కార్యాలయం వద్ద వీరు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా మట్టి విగ్రహాలు పంపిణీ చేశారు. ఇక విగ్రహాల ను భక్తులు తీసుకునిపోవడానికి ప్లాస్టిక్ కవర్లు కాకుండా జనపనార సంచులను అందజేసి పర్యావరణ పరిరక్షణ కోసం సంస్థ నిర్వాహకులు ఎంత కృషి చేస్తున్నారో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్న సంస్థ సభ్యులు



మహా శిల్పులు

దేవతామూర్తుల విగ్రహాలకు తమ అద్భుతమైన కళతో ప్రాణం పోస్తున్న ఆ కళాకారులు నిజంగా మహాశిల్పులే. చెరువుమట్టితో పాటు కొబ్బరిపీసు, గడ్డిని వినియోగించి అందమైన విఘ్నేశ్వర ప్రతిమలను తయారు చేస్తున్నారు. వీటికి రంగురంగుల రంగులు అద్దిి ఔరా అనిపించేలా తీర్చిదిద్దుతున్నారు. సూర్యాపేట జిల్లాకేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్డు సమీపంలో సుమారు 15 కుటుంబాలు విగ్రహాల తయారీనే జీవనాధారంగా మార్చుకున్నాయి. వివరాల్లోకి వెళ్తే..

- అద్భుతమైన కళతో గణేశ్ విగ్రహాల తయారీ
- సూర్యాపేటలో 25 ఏళ్లుగా ఇదే వృత్తిలో 15 కుటుంబాలు
- ఏటా వందల సంఖ్యలో విగ్రహాల విక్రయం
- ప్రభుత్వం ప్రోత్సహిస్తే మట్టి విగ్రహాలు తయారు చేస్తామంటున్న కళాకారులు

సూర్యాపేట : ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన 15 కుటుంబాలు సూర్యాపేట జిల్లాకేంద్రంలో సుమారు 25 ఏళ్లుగా విగ్రహాల తయారీ చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరంతా రాజస్థాన్‌లో వివిధ ఆకృతుల్లో విగ్రహాల తయారీకి శిక్షణ పొందారు. ఈ శిక్షణలో నైపుణ్యం సాధించిన కళాకారులు వందలాది విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. వలసొచ్చిన వీరు గూడు కోసం ఖమ్మంక్రాస్ రోడ్డులో విజయవాడ వైపు వెళ్లే దారిలోని ఖాళీ స్థలాలను కిరాయికి తీసుకున్నారు. ఈ ప్రాంతాల్లో కుటుంబాలు నివాసం ఉండేందుకు డేరాలు వేసుకోవడంతో పాటు విగ్రహాల తయారు కోసం షెడ్లను నిర్మించుకున్నారు. విగ్రహాలకు ఒక రూపం ఇవ్వడంతో పాటు వివిధ రకాల రంగులతో సుందరంగా తీర్చిదిద్దే పనిలో కుటుంబంలోని భార్యభర్తలతో పాటు వారి పిల్లలు భాగస్వాములు అవుతున్నారు. విగ్రహాలకు రంగులు అద్దే సమయంలో అదనంగా కూలీలకు పని కల్పించి ఉపాధి చూపుతున్నారు. ఈ కుటుంబాల్లో చిన్నారులు సైతం తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ విగ్రహాల తయారీలో నిమగ్నమవుతున్నారు. ఇలా విగ్రహాల తయారీకి వాడే ముడిసరుకు, రంగులకు పోగా సంవత్సరానికి ఒక్కో కుటుంబం రూ.60 నుంచి రూ.70 వేల ఆదాయాన్ని పొందుతుంది. రానురాను పీఓపీ విగ్రహాల ఏర్పాటుపై ప్రజలకు మోజు తగ్గుతుండడం.., ప్రభుత్వం మట్టి విగ్రహాల తయారీని ప్రోత్సాహిస్తున్నందున వాటి తయారీలో తమను భాగస్వామ్యం చేసి ఆర్థికంగా చేయూతనివ్వాలని వారు కోరుకుంటున్నారు.



ఆర్థికంగా చేయూతనివ్వాలి

25 ఏళ్లుగా వినాయక విగ్రహాల తయారీ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం కోరుతున్న విధంగా మట్టి విగ్రహాలు తయారు చేసి అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. విగ్రహాల తయారీకి ప్రభుత్వ స్థలం ఇవ్వాలి. కేటాయించాలి.

- వెంకటేశ్వర్లు, విగ్రహాల తయారీదారుడు



రాజస్థాన్‌లో శిక్షణ పొందాం

విగ్రహాలను వివిధ ఆకృతుల్లో తయారు చేసేందుకు రాజస్థాన్‌లో ప్రత్యేక శిక్షణ పొందాం. 15 ఏళ్లుగా అందమైన వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నా. భక్తులు కోరుకున్న ఆకారంలో విగ్రహాలు తయారు చేస్తున్నాం.

- బాలాజీ, విగ్రహాల తయారీదారుడు



తుర్కపల్లి (ఆలేరు) : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన స్వర్ణకారుడు యెల్లోజు ఆగాచారి ప్రతి ఏటా మట్టి వినాయక విగ్రహాలనే తయారు చేస్తున్నాడు. వినాయక చవితి వచ్చిందంటే ఊరంతా విగ్రహాల కోసం వీరి కుటుంబం మీదే ఆధారపడతారు. చవితి పండుగకు పది రోజుల ముందుగానే అన్ని పనులు మానుకుని కేవలం గణేశ్ మట్టి విగ్రహాలను తయారు చేసి గ్రామస్తులకు విక్రయిస్తున్నాడు.

తాత, తండ్రి బాటలోనే..

ఆగాచారి నాన్న రామలింగం, తాత ఆగమయ్య కూడా వినాయక నవరాత్రులు వస్తే మట్టిని తెచ్చి విగ్రహాలు తయారు చేసి గ్రామంలో విక్రయించేవారు. ఆయన కాలంలో రంగుల వినాయకులు రాజ్యమేలుతున్నా రామలింగం చేసే వినాయకులకు మంచి గిరాకీ ఉండేది. రంగుల వినాయకుల వల్ల పర్యావరణానికి హానితలపెట్టిన వారమవుతామని భావించి, వారు మట్టి విగ్రహాలనే తయారు చేస్తున్నారు. చేసిన విగ్రహాలకు ఎటువంటి ధర ప్రకటించరు. వారికి ఏమిచ్చినా్న తీసుకుంటుండడం గమనార్హం.



విగ్రహాన్ని తయారు చేస్తున్న ఆగాచారి



గణేశ్ విగ్రహానికి తుది మెరుగులు దిద్దుతున్న కళాకారుడు

మూడు తరాల నుంచి మట్టి విగ్రహాలే..

మూడు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు



మా తాత, తండ్రి మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి గ్రామంలో విక్రయించేవారు. పర్యావరణాన్ని కాపాడాలని ఎటువంటి రసాయనాలు ఉపయోగించకుండా విగ్రహాలను తయారు చేసేవారు. వారి బాటలోనే మేము కూడా నడుస్తున్నాం. ఎంత పని ఉన్నా మూడు రోజుల ముందు నుంచే మట్టి విగ్రహాల తయారీలో తలమునకలవుతాం. చెరువు నుంచి మట్టి తెచ్చుకుని దాన్ని పట్టి, మరసటి రోజు నానబెట్టి, బాగా నానిన తర్వాత వినాయక చవితి రోజు ఉదయం విగ్రహాలను తయారు చేస్తాం. ప్రస్తుతం 50 విగ్రహాలు తయారు చేస్తాం. కోరుకున్న వారి ఇంటికి మేమే చేరుస్తాం. కొంతమంది ఇంటికి వచ్చి తీసుకెళ్తున్నారు.

- యెల్లోజు ఆగాచారి, తుర్కపల్లి

ప్రతిపక్షాలకు స్థానం లేదు

ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

మోటకొండూర్ (ఆలేరు) :

సీఎం కేసీఆర్ సబ్బండ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ బంగారు తెలంగాణ సాధన దిశగా సాగుతున్నారని, రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలకు స్థానం లేదని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శనివారం పలుఅభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని మాట్లాడారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మీసేవ కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మండల తహసీల్దార్ కార్యాలయంలో 17 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందించారు. టీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మోటకొండూర్, ఆరేగూడెం, చందేపల్లి గ్రామాల్లో బుగ్గ శ్రీనివాస్, మహేందర్, శ్రీహరి, కల్లెం శ్రీధర్ ఆధ్వర్యంలో యువకులు పెద్దసంఖ్యలో ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితులవుతూ టీఆర్‌ఎస్‌లో పెద్ద సంఖ్యలో చేరుతున్నారన్నారు. మండల కేంద్రంలోని సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని, వచ్చే సంవత్సరంలోగా ప్రభుత్వ జూనియర్ కాలేజీని ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమాల్లో ఎంపీపీ గడ్డమీది స్వప్నరవీందర్ గౌడ్, జెడ్పీటీసీలు కర్రె కమలమ్మవెంకటయ్య, గంగపురం మల్లేష్, తహసీల్దార్ కృష్ణమూర్తి, ఆర్ఐ యాదగిరి, దూదిపాల రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు కొంతం లక్ష్మీమోహన్ రెడ్డి, సీస బాలరాజ్‌గౌడ్, సుదగాని సత్తమ్మ, ఏనుగు లక్ష్మీనాగిరెడ్డి, గుండు పెంటయ్యగౌడ్, ఏలూరి కవితావెంకటేష్, ఏనుగు మాధవిచంద్రారెడ్డి, ఎంపిటిసీలు బుగ్గ పర్వతాలు, ఎగ్గిడి బాలమ్మబాలయ్య, ఏనుగు అంజిరెడ్డి, నాయకులు బొట్ల శంకర్, ఈరగాని శ్రీనివాస్‌గౌడ్, వడ్డెబోయిన రమేష్, కొల్లూరి మల్లేష్(మిత్ర), బాల్ధ సిద్ధులు, రేగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

అప్రమత్తంగా ఉండాలి


చెక్ పోస్టు వద్ద మాట్లాడుతున్న తరుణ్‌జోషి

ఆలేరు : గణనాథులను నిమజ్జనం చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని రాచకొండ కమిషనరేట్ జాయింట్ కమిషనర్ తరుణ్‌జోషి సూచించారు. నవరాత్రుల అనంతరం గణపతి ప్రతిమలను నిమజ్జనం చేసే రాఘవాపురంలోని కాశిబుగ్గ చెరువును శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనానికి ముందు జరిగే శోభాయాత్రలో యువత జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆయన వెంట డీసీపీ పాలకుర్తి యాదగిరి, ఏసీపీ సాదుమోహన్, ట్రాఫిక్ ఏసీపీ రషీద్, సీఐ ఆంజనేయులు, ఎస్ఐ ఎం.నర్సింహులు, సర్పంచ్ బక్క రాంప్రసాద్ పాల్గొన్నారు.

ఠాణాను సందర్శించిన జాయింట్ కమిషనర్

బీబీనగర్ (భువనగిరి) : మండల కేంద్రంలోని ఠాణాను శుక్రవారం రాచకొండ జాయింట్ కమిషనర్ తరుణ్ జోషి సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ నిర్వహణ, నేరాలు జరగకుండా తీసుకుంటున్న చర్యలు, కేసుల వివరాలు తదితర విషయాలను ఎస్ఐ సురేష్‌కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేసుల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

27న టీఆర్‌ఎస్‌కేవీ జిల్లాస్థాయి సమావేశం

భువనగిరిటౌన్ : ఈనెల 27న టీఆర్‌ఎస్ కార్మిక విభాగం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం భువనగిరి వైఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్టు టీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు మందుల వెంకటయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యే తదితరులు హాజరవుతున్నట్టు చెప్పారు.

విద్యా రంగానికి నిధులు కేటాయించాలి : వేణు

భువనగిరి : యాదాద్రి భువనగిరిలో ప్రభుత్వ విద్యా రంగానికి నిధులను కేటాయించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వేణు అన్నారు. శనివారం పట్టణంలోని జైని మల్లయ్య గుప్త నివాసంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కామన్ విద్యా విధానం రాష్ట్రానికి సమానత్వాన్ని తీసుకొచ్చి పేదరికాన్ని నిర్మూలించడానికి ఆయుధం ఉపయోగపడుతుందన్నారు. శ్రీ లక్ష్మీ నర్సింహాస్వామి డిగ్రీ కళాశాలను ప్రభుత్వ డిగ్రీ కళాశాలగా మార్చాలన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం జిల్లా కన్వీనర్ ఉప్పల ఉదయ్‌కుమార్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నవీన్, కిశోర్, జాని, సాయిచరణ్, అరుణ్, శ్రీకాంత్, ప్రశాంత్, రాజులు పాల్గొన్నారు.

ప్రభుత్వం కాలయాపన చేస్తుంది

బీబీనగర్ (భువనగిరి) : బీబీనగర్‌లోని నిమ్స్, సీసీఎంబీ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం పూటకో మాట మాట్లాడుతూ కాలయాపన చేస్తూ పబ్బం గడుపుతుందని యువ తెలంగాణ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి ఆరోపించారు. కొండమడుగు మెట్టు సమీపంలోని సీసీఎంబీకి చెందిన స్థలాన్ని ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ మరణానంతరం నిమ్స్‌ను పట్టించుకునే నాథుడే లేడన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిమ్స్ నిధులు పరిస్థితి జీఓలకే పరిమితమైందని, ఈప్రాంత ఎంపీ, ఎమ్మెల్యే నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నిధులు, భూమి ఉన్నా సీసీఎంబీ ప్రాజెక్టు అడుగు ముందుకు పడటం లేదన్నారు. ఓవైపు కార్పొరేట్ ఆస్పత్రులకు లాభం చేకూర్చేందుకు సీఎం నిమ్స్‌ను పట్టించుకోకపోగా మరోవైపు నార్నే ఎస్టేట్ నుంచి అధికార పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు ముడుపులు పొందుతూ సీసీఎంబీకి చెందిన స్థల వివాదం కొలిక్కి రానివ్వడం లేదని ఆరోపించారు. నిమ్స్, సీసీఎంబీ సాధన కోసం సెప్టెంబర్ 8న 5 జిల్లాల ప్రజా సమీకరణతో కలిసి ధర్నా చేస్తున్నామని, ఎలాంటి పరిణామాలు చోటు చేసుకున్నా ఈ ప్రాంత ఎంపీ, ఎమ్మెల్యేలు బాధ్యత వహించాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనారాయణ, సాయిలు, శంకర్, గోళి నరేందర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, రాజ మల్లేశం, భాస్కర్, జంగయ్య, అశోక్, రవి, శ్రీకాంత్ పాల్గొన్నారు.


సీసీఎంబీ స్థలాన్ని పరిశీలిస్తున్న జిట్టా బాలకృష్ణారెడ్డి

విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి

వలిగొండ (భువనగిరి) : సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బీజేపీ యువమోర్చా జిల్లా అధ్యక్షుడు సురకంటి రంగారెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్యలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని కార్యాలయంలో శనివారం ముఖ్యుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, నాయకులు బచ్చు శ్రీనివాస్, మైసోళ్ల మత్స్యగిరి, కుంభం మహేశ్, దంతూరి రాజు, బుంగపట్ల మహేశ్ పాల్గొన్నారు.

నూతన పెన్షన్ విధానం అమలు చేయాలి

చౌటుప్పల్ (మునుగోడు) : సామాజిక భద్రతతో కూడిన నూతన పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు టి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎస్‌టీఓ కార్యాలయం ఆవరణలో సెప్టెంబరు 1న నిర్వహించనున్న సామూహిక సెలవు దినానికి సంబంధించిన పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పెన్షన్ విధానం పూర్తిగా లోపభూయిష్టంగా ఉందన్నారు. తక్షణమే పాత విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సామూహిక సెలవులో ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక ఎస్టీఓ శ్రీకాంత్, వీఆర్వోల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి నాగేశ్, డివిజన్ బాధ్యుడు కె.రమణారెడ్డి, నాయకులు కె.గాలయ్య, ఎ.నాగేష్, గుత్తా వెంకటరెడ్డి, రమేశ్, కేఆర్ మాధవరెడ్డి, మోటె సత్తయ్య, దశరథ, మల్లికార్జున్, కిరణ్, వాజిద్, సాయి నిఖిల్, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



ధర్నా చేస్తున్న ఇస్కిళ్ల గ్రామస్తులు

రామన్నపేట (నకిరేకల్) : ఇస్కిళ్ల–జనంపల్లి గ్రామాల మధ్య ఉన్న మట్టిరోడ్డును ఆక్రమించుకుని రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న సోలార్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దారికి అడ్డంగా నిర్మించిన గోడను తొలగించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఆక్రమణలకు పాల్పడిన సోలార్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి జెల్లెల పెంటయ్య, మాజీ ఎంపీటీసీ కన్నెబోయిన అయిలయ్య మాట్లాడుతూ పూర్వకాలం నుంచి ఇస్కిళ్ల– జనంపల్లి గ్రామాల మధ్య దారి ఉండేదని, ఇరు గ్రామాలకు చెందిన రైతులు ఈ దారి మీదుగానే రాకపోకలు సాగించేవారని, 2014లో ఎన్ఆర్ఈజీఎస్ కింద రోడ్డుకు మరమ్మతులు చేశారని వివరించారు. ప్రభుత్వ యంత్రాంగం స్పందించకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో మాజీ సర్పంచ్ గన్నెబోయిన విజయభాస్కర్, కాకులారపు యాదిరెడ్డి, ఎండీ జమీరుద్దిన్, యాదాసు యాదయ్య, కె.ధనుంజయ్, వి.అశోక్, బి.నర్సింహ, చంద్రయ్య, మీనయ్య, బందెల రాములు, శ్రీశైలం, ఉత్తరయ్య, వి.యాదగిరి, వెంకన్న, రవి, లింగయ్య పాల్గొన్నారు.

రిజర్వాయర్‌గా మార్చకపోతే ఉద్యమం

బొమ్మలరామారం (ఆలేరు) : గోదావరి జలాలతో శామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చకపోతే ప్రజా ఉద్యమం నిర్వహిస్తామని బీజేపీ రాష్ట్ర నాయకుడు కాసం వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అన్నారు. మండలంలోని రంగాపూర్‌లోని సూర్య ఫంక్షన్ హాల్‌లో శనివారం గోదావరి జల సాధన కోసం బీజేపీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి మాట్లాడారు. శామీర్‌పేట చెరువును రిజర్వాయర్‌గా మార్చితే చెరువు నుంచి గ్రావిటీ ద్వారానే 60 కిలోమీటర్ల మేర భువనగిరి యాదాద్రి జిల్లా సంగెంలోని మూసీ వరకు ప్రవహిస్తుందన్నారు. గొలుసు కట్టు చెరువుల ద్వారా ప్రతి ప్రాంతానికి నీరు అందడంతో పాటు భూగర్భ జలాల శాతం పెరుగుతుందన్నారు. శామీర్‌పేట్ చెరువును గోదావరి జలాలతో నింపుతామని చెబుతున్న ముఖ్యమంత్రి మాటల్లో చిత్తశుద్ధి లేదని డీపీఆర్‌లో ఈ ప్రాంతాలను పొందుపరచకుండా రైతులను మోసం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్ట్ ద్వారానే గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయాల్సి ఉండగా అమలు కాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో సైతం బొమ్మల రామారం లేకపోవడం దారుణమన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి శామీర్‌పేట్ చెరువును రిజర్వాయర్‌గా మార్చేందుకు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నర్ల నర్సింగ్‌రావు, రంగా రామాగౌడ్, కొలను చంద్రశేఖర్‌రెడ్డి, మాదిరెడ్డి సుభాష్‌రెడ్డి, చిమ్ముల భూపాల్ రెడ్డి, రవి శంకర్, పక్కీరు రాజేందర్‌రెడ్డి, గుండ్ల గోపాల్, ముక్కెర్ల గణేష్, గొలను కొండ భాస్కర్ పాల్గొన్నారు.


కరపత్రం విడుదల చేస్తున్న పీవీ, తదితరులు



మన భువనగిరి
సాక్షి
యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

పెన్షన్ అందజేయాలి

భువనగిరి : 50 సంవత్సరాలు నిండిన నాయీ బ్రాహ్మణులకు పెన్షన్ అందజేయాలని ఆ సేవా సంఘం జిల్లా నాయకుడు వన్నాల రమేష్ అన్నారు. శనివారం ధర్మశాలలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.

తొమ్మిది మంది బైండోవర్

వలిగొండ : వినాయకచవితి, బక్రీద్ నేపథ్యంలో ఎలాంటి అలర్లు చెలరేగకుండా ఉండడానికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన తొమ్మిది మందిని బైండోవర్ చేసినట్టు ఎస్ఐ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరిని చౌటుప్పల్ ఆర్డీఓ సూరజ్‌కుమార్ ఎదుట హాజరుపర్చి వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశామని పేర్కొన్నారు.

డీటీఎఫ్ మండల అధ్యక్షుడిగా మహేశ్

తుర్కపల్లి : ఉపాధ్యాయుల సంఘం డీటీఎఫ్ మండల కమిటీని జిల్లా అధ్యక్షుడు భాస్కర్, ప్రధాన కార్యదర్శి సత్తయ్య ఆధ్వర్యంలో శనివారం ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా సీహెచ్.మహేశ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా ప్రవీణ్, సుజాత, కార్యదర్శులు శశికాంత్, సోక్రాత్, కేశ నాగులు, కౌన్సెలర్‌గా జానోల్లోదిన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చర్యలు తీసుకోవాలి

భువనగిరిఅర్బన్ : ఏసుక్రీస్తు విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్టు రాంచంద్రయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత శిక్షణ

భువనగిరిటౌన్ : పట్టణంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు మెప్మా సన్ స్కిల్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సన్‌స్కిల్స్ మేనేజర్ సీహెచ్.రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్‌లో ఉచిత శిక్షణతో పాటు ఉపాధి కల్పిస్తారని, పూర్తి వివరాలకు 8919454544, 7032798203 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఘనంగా రామానుజరావు శతజయంతి

భువనగిరి : సాహితీమూర్తి, జాతీయోద్యమకర్త దేవులపల్లి రామానుజరావు శతజయంతి కార్యక్రమాన్ని శనివారం తెలంగాణ బ్రాహ్మణపరిషత్ ఆధ్వర్యంలో స్థానిక కాచరాజు మినీహాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు మాట్లాడారు.

బిందేశ్వరి ప్రసాద్ జయంతి

భువనగిరి : బీహార్ దివంగత మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరిప్రసాద్ మండల్ 99వ జయంతిని శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆ సంఘం కార్యాలయంలో బిందేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పాడి గేదెలు మృతి

బీబీనగర్ : మండలంలోని రహీమ్‌ఖాన్‌గూడెం గ్రామ సమీపంలో శనివారం విద్యుత్ షాక్ తగిలి రెండు పాడి గేదేలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రహీమ్ ఖాన్ గూడెం గ్రామానికి చెందిన బద్దం ఆగిరెడ్డి పాడి గేదేలు వ్యవసాయ పోలం వద్ద మేస్తుండగా అక్కడే ఉన్న స్తంభం నుంచి విద్యుత్ తీగలు తెగిపడి విద్యుత్ సరఫరా కావడంతో గేదేలు అటు వైపు వెళ్లి తీగలకు తగలడంతో అవి అక్కడికక్కడే మృతి చెందాయి. రూ.1.30 లక్షల వరకు నష్టపోయాయని బాధితుడు తెలిపారు.

కొలువుదీరిన గణపయ్య

‘ఓ బొజ్జ గణపయ్య.. నీ బంటు మీమయ్యా..’ అంటూ విఘ్నేశ్వరుడిని భక్తులు వాడవాడలా పూజించారు. వినాయక చవితి నవరాత్రోత్సవాల సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా గణపతి విగ్రహాలను ప్రతిష్టించి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

– భువనగిరి/ భువనగిరిఅర్బన్/ భువనగిరిటౌన్/ తుర్కపల్లి/ భూదాన్‌పోచంపల్లి/ వలిగొండ/ బొమ్మలరామారం/ బీబీనగర్



భువనగిరిటౌన్ : పూజలు చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుర్వి



బీబీనగర్ : బ్రాహ్మణపల్లిలో పూజల్లో పాల్గొన్న జిట్టా



భట్టుగూడెంలో పింగళ్‌రెడ్డి పూజలు

ఘనంగా బోనాల పండుగ

వలిగొండ : మండలంలోని గోకారంలో గౌడ కులస్తులు కంఠమహేశ్వరస్వామికి బోనాలు శుక్రవారం సమర్పించారు. డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పునకాలతో బోనాల ఊరేగింపు సాగింది. కార్యక్రమంలో గుండు దానయ్య, మద్దెల రాజయ్య, మద్దెల ధనుంజయ్య, అంబాల బుచ్చయ్య, తొడ్పునూరి శంకరయ్య, మద్దెల మారయ్య, మారబోని లింగస్వామి, బైరు లక్ష్మణ్, గౌడ పెద్దలు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని రేవనపల్లిలో శనివారం పద్మశాలి మహాజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ భద్రావతిదేవి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు సాంప్రదాయకంగా నెత్తిన బోనాన్ని ఎత్తుకుని డప్పువాయిద్యాల మధ్య ప్రదర్శనగా వెళ్లి భద్రావతిదేవికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో మహాజన సంఘం అధ్యక్షుడు గుర్రం చంద్రయ్య, కొంగరి వెంకటేశం, సూరపల్లి పాండు, వనం నర్సింహ, రమేశ్, ప్రభాకర్, అంజయ్య, సిద్దిరాములు, ధనుంజయ్య, భాస్కర్ పాల్గొన్నారు.



వలిగొండ : బోనాలు తీసుకెళ్తున్న మహిళలు

ఆర్థిక సాయం అందజేత

వలిగొండ : మండలంలోని వేములకొండకు చెందిన అరూరు పీఏసీఎస్ సభ్యుడు గోనే దేవయ్య ఇటీవల మృతిచెందాడు. దీంతో ఆ కుటుంబానికి సంస్థ తరపున మంజూరైన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని చైర్మన్ వాకిటి అనంతరెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఆకుల వెంకన్న, మాడ్గుల సురేష్, కట్ట సత్తయ్య, ఎలగందుల రవీందర్, లింగయ్య, సీఈఓ నర్సింహులు పాల్గొన్నారు.

టేకులసోమారం సర్పంచ్ పనుమటి మమతనరేందర్‌రెడ్డిలు తమ కుమారుడు హర్షారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా చౌటుప్పల్ అమ్మ నాన్న ఆశ్రమానికి రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందించారు.

భువనగిరిఅర్బన్ : మండలంలోని హన్మాపురం గ్రామానికి చెందిన ఏనుగు భారతమ్మ శనివారం ఆరోగ్యంతో మృతిచెందింది. గ్రామ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆమె కుటుంబానికి రూ.5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో రెడ్డిసంఘం అధ్యక్షుడు గోమారి మహిపాల్‌రెడ్డి, రాంరెడ్డి, శివలింగారెడ్డి, ధర్మారెడ్డి, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

పింఛన్‌దారుల ఆందోళన

వలిగొండ : కంచనపల్లి పోస్టాఫీస్‌లో ఇంటర్నెట్ సిగ్నల్స్ అందక బయోమెట్రిక్ విధానం కొద్ది నెలలుగా పనిచేయకపోవడంతో పెన్షన్‌దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శని వారం సైతం అదే సమస్య తలెత్తడంతో పోస్టాఫీస్ ఎదుట ఆందోళనకు దిగారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక పరిపుష్టిని సాధించాలని ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్, జెడ్పీటీసీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం గడ్డం దానయ్య అనే గీత కార్మికుడికి ఎక్సైజ్‌శాఖ, బీసీ కార్పొరేషన్ ద్వారా గుడుండా బాధిత పునరావాస పథకం కింద రూ.2 లక్షలతో ఏర్పాటు చేసిన స్టేషనరీ జనరల్ స్టోర్, జీరాక్స్ సెంటర్‌ను కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గుత్తా నరేందర్‌రెడ్డి, ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రయాదవ్, పాటి సుధాకర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, మధు ఉన్నారు.

కాల్వను పరిశీలించిన ఎమ్మెల్యే

భువనగిరిఅర్బన్ : మండలంలోని బొల్లేపల్లిలో ఉన్న కాల్వను శనివారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొల్లేపల్లి కాల్వ నుంచి చెరువు వరకు జరుగుతున్న పనులను పూర్తి చేసి రైతులకు సాగు నీటిని అందించాలన్నారు. అనంతరం నందగిరితండా వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న కాల్వను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గోద శ్రీనివాస్‌గౌడ్, ఎం.బాలయ్య, మల్లేశం, రఘు, ఫక్కీర్, శంకరయ్య, శ్రీనివాస్, రఘు, రైతులు పాల్గొన్నారు.



కాల్వను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పైళ్ల

న్యూస్ బాక్స్

ఆలయ అభివృద్ధికి కృషి

భువనగిరిఅర్బన్ : మండలంలోని నమాత్‌పల్లిలో ఉన్న పూర్ణగిరి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని సోలిపురం శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. శనివారం నమాత్‌పల్లి గ్రామంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో రావి సురేందర్‌రెడ్డి, నాగారం అంజయ్య, సర్పంచ్ పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్, చింత బాలయ్య, మొలుగు లక్ష్మయ్య, రాములు, లక్ష్మీనారాయణగౌడ్, బాలమల్లేష్, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

‘327 యూనియన్ అభ్యర్థిని గెలిపించాలి’

భువనగిరి : సెప్టెంబర్ 8న విద్యుత్ సంస్థలో జరగనున్న ఎన్నికల్లో 327యూనియన్ అభ్యర్థిని గెలిపించాలని ఆ యూనియన్ స్టేట్ సెక్రటరీ శ్రీధర్ కోరారు. సంఘం అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ శనివారం భువనగిరి పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఆయన వెంట యూనియన్ డివిజన్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి హరిబాబు, హరిసింగ్, స్వామి, పాండు, సిద్దేశ్వర్, నర్సింగరావు, నర్సింహ, నాగేశ్వర్ ఉన్నారు.

11వ రోజుకు చేరిన సమ్మె

భువనగిరిఅర్బన్ : మండల స్థాయి ఉద్యోగుల అకౌంటెంట్స్, ఆపరేటర్లు, అటెండర్లు తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన సమ్మె శనివారం 11వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా ఆ సంఘం అధ్యక్షురాలు స్వప్న మాట్లాడుతూ సెర్ప్ నుంచి హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, పి.సంతోష్‌కుమార్, జి.శ్రీలత, ఏ.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

భువనగిరిటౌన్ : సామాజిక న్యాయం సమగ్రాభివృద్ధి లక్ష్యంతో ముందుకు సాగుతున్న టీమాస్ యాదాద్రిభువనగిరిలో టీమాస్ ఆవిర్భావ సభ ఈనెల 29న జరుగుతుందని ఈ సభకు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు పైళ్ల ఆశయ్య పిలుపునిచ్చారు. శనివారం వర్తక సంఘం భవనంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో వివిధ కుల సంఘాల నాయకులు కూతాటి సురేష్, సత్యనారాయణ, నాగపురం నర్సింహా, సేవర్తి నర్సింహా, రమేష్, కిషన్, సంతోష్, ఇంతియాజ్, బట్టుపల్లి అనురాధ, కృష్ణ, గణేష్ పాల్గొన్నారు.

సభకు తరలిరావాలి

భువనగిరి : నల్లగొండలో ఈనెల 28న నిర్వహించే సమాచార హక్కు వికాస సమితి వార్షికోత్సవ ప్రథమ మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ సమాచార హక్కు వికాస సమితి జిల్లా కన్వీనర్ అక్కనపల్లి శ్రవణ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

వలిగొండ : కాంగ్రెస్‌ను గ్రామగ్రామాన బలోపేతం చేయాలని మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్యలు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో గ్రామశాఖల అధ్యక్ష, కార్యదర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు.

'ప్లానింగ్ అండ్ ద పూర్' గ్రంథ రచయిత?



బి. శ్రీనివాస్ పట్నాయక్
సబ్జెక్టు నిపుణులు
Sky wizards IAS academy.





మాదిరి ప్రశ్నలు

1. వాలా సందర్భాల్లో ద్రవ్యోల్బణం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందేవారెవరు?
1) పెన్షనర్లు 2) ఉద్యోగులు
3) వినియోగదార్లు
4) రుణగ్రస్తులు

2. నాబార్డ్ నేరుగా ఎవరికి అప్పు ఇస్తుంది?
1) చిన్న రైతులకు
2) గ్రామ చేతిపనివారికి
3) చిరు వ్యాపారులకు
4) పైవేవీకావు

3. మనదేశంలో నగరీకరణ పెరగడానికి కారణం?
1) నగరంలో పరిశ్రమలు, వ్యాపారం పెరగడం
2) గ్రామీణ ప్రాంతాల్లో అధిక జనాభా ఒత్తిడి
3) వ్యవసాయ రంగంలో అల్ప ఉత్పాదకత
4) పైవన్నీ

4. భారత్‌లో 'లక్ష్యం ప్రజాపంపిణీ విధానం (TPDS)'ను ఏ సంవత్సరం నుంచి అమలు చేశారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

5. 20-పాయింట్ పథకాన్ని ఇందిరాగాంధీ ఏ సంవత్సరంలో ప్రకటించారు?
1) 1973 2) 1975
3) 1977 4) 1976

6. భారత ఆర్థిక వ్యవస్థ వెనుకబడి ఉండటానికి కింది వాటిలో ముఖ్య కారణం ఏది?
1) అధిక జనసాంద్రత
2) మూలధన కొరత
3) వినియోగం కాని మానవ వనరులు, సహజ వనరుల సహజీవనం
4) స్వల్ప తలసరి ఆదాయం

7. 'బాంబే ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) ఇది జాతీయ ఆదాయానికి మూడురెట్లు
2) తలసరి ఆదాయాన్ని రెండు రెట్లు పెంచడం లక్ష్యం
3) 15 ఏళ్లకు ఏర్పాటు చేసిన ప్రణాళిక
4) పైవన్నీ

8. 'దీర్ఘదర్శి ప్రణాళిక'కు సంబంధించి కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ) ద్రవ్యోల్బణ రహిత ఆర్థిక సుస్థిరత
బి) సత్వర ఆర్థిక వృద్ధి
సి) సాంఘిక న్యాయం లక్ష్యం
డి) 15 నుంచి 20 ఏళ్ల పరిధి కలిగి ఉండటం
1) ఎ, బి, సి 2) ఎ, సి, డి
3) బి, సి, డి 4) ఎ, బి, సి, డి

9. వాక్యం (ఎ): రెండో పంచవర్ష ప్రణాళికను భారీ పెట్టుబడుల వ్యూహం ఆధారంగా రూపొందించారు
వాక్యం (బి): పబ్లిక్ రంగం అభివృద్ధి చెందితేనే ప్రైవేట్ రంగ పెట్టుబడులకు అనుకూల వాతావరణం ఏర్పడుతుంది
1) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ
2) (ఎ), (బి) వాక్యాలు సరైనవి, (ఎ)కు (బి) సరైన వివరణ కాదు
3) (ఎ) సరైంది, (బి) సరైంది కాదు
4) (బి) సరైంది, (ఎ) సరైంది కాదు

10. భారతదేశంలో వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏ సంవత్సరంలో ఏర్పాటు చేశారు?
1) 1960 2) 1965
3) 1970 4) 1968

11. ఆర్థిక వ్యవస్థలోని వ్యవసాయ రంగం నుంచి ఇతర రంగాలకు పనివారిని మార్చు చేయడానికి సూచించేది?
1) వెనుకబాటు తనం
2) సాంకేతిక పురోగతి
3) ఆర్థిక వృద్ధి 4) ఎక్కువ వేతనాలు

12. పెట్టుబడుల ఉపసంహరణల కమిటీ అధ్యక్షుడు ఎవరు?
1) అరుణ్ జైన్
2) రంగరాజన్ 3) అమర్త్య సేన్
4) ఎల్.కె. ఝా

13. హరిత విప్లవ ప్రయోజనాలు.. ఏ సౌకర్యా ఉన్న ప్రాంతాలకు పరిమితమైనవి?
1) అధిక దిగుబడి రకాల వంగడాలు ఉన్న సౌకర్యాలు
2) నీటి పారుదల సౌకర్యాలు
3) రసాయన ఎరువుల లభ్యత సౌకర్యాలు
4) పంటల మార్పిడి సౌకర్యాలు

14. ప్రపంచీకరణ అంటే వివిధ దేశాల మధ్య స్వేచ్ఛగా ప్రవహించేది..?
1) వస్తువులు 2) పెట్టుబడులు
3) సాంకేతిక పరిజ్ఞానం
4) పైవన్నీ

15. సమష్టి డిమాండ్ పెరుగుదల కారణంగా ఉత్పన్నమయ్యేది?
1) మందకొడి ద్రవ్యోల్బణం
2) డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం
3) వ్యయ ప్రేరిత ద్రోవ్యోల్బణం
4) సప్లయ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

16. ఆర్థిక ప్రణాళికలను అమలు చేయడంలో ఏ దేశాన్ని మార్గదర్శకంగా తీసుకున్నారు?
1) రష్యా 2) జపాన్
3) అమెరికా 4) నార్వే

17. మోక్షగుండం విశ్వేశ్వరయ్య "Planned Economy of India"ను ఏ సంవత్సరంలో రాశారు?
1) 1933 2) 1934
3) 1935 4) 1936

18. భారతదేశ ప్రజల ఆర్థిక సంక్షేమానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) ట్రికల్ – డౌన్ బెనిఫిట్
2) వినియోగ వస్తువుల అధిక దిగుమతులు
3) నిలకడతో కూడిన వృద్ధి
4) అసమానతలతో తగ్గింపు

19. రైత్వారీ పద్ధతికి సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) దీన్ని లార్డ్ హేస్టింగ్స్ గవర్నర్ జనరల్‌గా ఉన్నప్పుడు ప్రవేశపెట్టారు
2) 1820లో ప్రవేశపెట్టారు. ఇది 52% ఆచరణలో ఉంది
3) దీన్ని థామస్ మన్రో, రీడ్ పర్యవేక్షించారు
4) పైవన్నీ సరైనవే

20. ప్రచ్ఛన్న నిరుద్యోగం అంటే?
1) అన్ని కాలాల్లో ఉద్యోగ లభ్యత
2) విశ్రాంత ఉద్యోగులు
3) పూర్తికాలం ఉద్యోగం లేని వ్యక్తులు
4) తక్కువ మంది కావాల్సిన పనిలో ఎక్కువ మంది పనిచేయడం

21. ఏ విధానంలో గ్రామ భూమి సంయుక్త స్వామ్యం పరిధిలో ఉంటుంది?
1) జమీందారీ విధానం
2) మహల్వారీ విధానం
3) రైత్వారీ విధానం 4) పైవేవీ కావు

22. భారతదేశ వ్యవసాయానికి సంబంధించి కింది వాటిలో సరికానిది?
1) హరిత విప్లవం అంటే వ్యవసాయ ఉత్పత్తుల త్వరిత పెరుగుదల
2) భారత వ్యవసాయం రుతుపవనాల జూదం
3) భారతదేశంలో వ్యవసాయం ద్వితీయ పరిశ్రమ
4) కమతాల సమీకరణ వ్యవసాయం పెరగడానికి ఉపయోగపడుతుంది

23. కింది వాటిలో పేదరికానికి కారణమైన ఆర్థికేతర అంశం ఏది?
1) వ్యవసాయంలో అల్ప ఉత్పాదకత
2) ఆదాయ అసమానతలు
3) అధిక జనాభా పెరుగుదల
4) అధిక నిరక్షరాస్యత

24. 'ప్లానింగ్ అండ్ ద పూర్' అనే గ్రంథాన్ని రాసిందెవరు?
1) బి.ఎస్. మిన్హాస్
2) వై.కె. అలఘ్ 3) జగదీష్ భగవత్
4) అమర్త్యసేన్

25. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకాన్ని సూత్రీకరించింది ఏది?
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) నాబార్డ్

26. దేశంలో వేగవంతమైన పారిశ్రామీకరణకు ప్రారంభించిన కొత్త విధానం?
1) ప్రైవేట్ పారిశ్రామికవేత్తలకు వివిధ రకాల రాయితీలను కల్పించడం
2) ప్రత్యేక ఆర్థిక మండళ్లను ఏర్పాటు చేయడం
3) అనేక దేశాలతో వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడం
4) పారిశ్రామిక విధానాల్లో సరికొత్త మార్పులకు ప్రణాళికలు వేయడం

27. మన దేశంలో అంత్యోదయ కార్యక్రమం మొదటగా ఏ రాష్ట్రంలో ప్రారంభించారు?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) ఒడిశా 4) రాజస్థాన్

28. కింది వాటిలో పరోక్ష పన్నుకు ఉదాహరణ?
1) ఎక్సైజ్ పన్ను
2) ఎస్టేట్ పన్ను 3) ఆదాయ పన్ను
4) సంపద పన్ను

29. కింది వాటిలో దేశంలో పేదరికం ఏర్పడటానికి కారణం?
1) తక్కువ ఉత్పాదకత
2) ఉద్యోగిత లేని ఆర్థిక అభివృద్ధి
3) తక్కువ స్థాయి ఆర్థిక అభివృద్ధి
4) పైవన్నీ

30. సాధారణంగా బ్యాంకు రేటులో పెరుగుదల దేన్ని సూచిస్తుంది?
1) మార్కెట్ వడ్డీ రేటులో పతనం
2) సెంట్రల్ బ్యాంకు.. ఇతర వాణిజ్య బ్యాంకులకు రుణాలు ఇవ్వకపోవడం
3) సెంట్రల్ బ్యాంకు సులభ ద్రవ్య విధానాన్ని అనుసరించడం
4) సెంట్రల్ బ్యాంకు కఠిన ద్రవ్య విధానాన్ని అనుసరించడం

31. జనాభా డివిడెండ్‌కు సంబంధించిన పూర్తి ప్రయోజనాలు పొందడానికి భారతదేశం ఏం చేయాలి?
1) నైపుణ్య వికాసాన్ని పెంపొందించాలి
2) మరిన్ని సామాజిక భద్రత పథకాలను ప్రవేశపెట్టాలి
3) శిశుమరణాల రేటును తగ్గించాలి
4) ఉన్నత విద్యను ప్రైవేటీకరించాలి

32. జతపరచండి.
జాబితా - I
i) నారిమన్ కమిటీ
ii) సరయూ కమిటీ
iii) మల్హోత్రా కమిటీ
iv) నరసింహం కమిటీ
జాబితా-II
a) లీడ్ బ్యాంక్ పథకం
b) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
c) బీమా రంగ సంస్కరణలు
d) బ్యాంకింగ్ సంస్కరణలు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

33. జతపరచండి.

బ్యాంకు	స్థాపించిన సంవత్సరం
i) ఐ.సి.ఐ.సి.ఐ.	a) 1955
ii) ఎల్.ఐ.సి.	b) 1956
iii) యు.టి.ఐ .	c) 1964
iv) ఎగ్జిమ్ బ్యాంక్	d) 1982

1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

34. జతపరచండి.
జాబితా-I
i) పుర నమూనా
ii) భారీ పరిశ్రమల వ్యూహం
iii) మానవ అభివృద్ధి సూచిక
iv) నవకల్పనల వృద్ధి రేటు
జాబితా-II
a) ఎ.పి.జె. అబ్దుల్ కలాం
b) మహలనోబిస్
c) మహబూబ్ హక్
d) షుంపీటర్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

35. సాధారణ ట్రెజరీ బిల్లుల కాలపరిమితి?
1) 91 రోజులు 2) 94 రోజులు
3) 90 రోజులు 4) 95 రోజులు

36. జతపరచండి.
జాబితా-I
i) మహవీర్ త్యాగి సంఘం
ii) భూతలింగం సంఘం
iii) కె.ఎన్. రాజ్ సంఘం
iv) సి.సి. ఛోక్స్ సంఘం
జాబితా-II
a) ప్రత్యక్ష పన్నుల పరిశీలన
b) పన్ను విధానాల ఆధునికీకరణ
c) వ్యవసాయంపై పన్ను
d) ప్రత్యక్ష పన్నులు
1) i-b, ii-c, iii-d, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-b, iii-d, iv-c

37. కింది వాటిలో ఏ దక్షిణాసియా దేశం స్థూల జాతీయ సంతోషాన్ని ప్రజల సుఖశాంతులకు సూచికగా పరిగణిస్తోంది?
1) భూటాన్ 2) బంగ్లాదేశ్
3) శ్రీలంక 4) ఆఫ్ఘనిస్తాన్

38. 'వృత్తులవారీ వ్యవస్థకు, ఆర్థికాభివృద్ధికి అవినాభావ సంబంధం ఉంటుంది' అని పేర్కొన్న వారెవరు?
1) ఎ.జి.బి. ఫిషర్
2) కాలిన్ క్లార్క్ 3) మాల్థస్
4) అమర్త్యసేన్

39. MRTP (Monopolies and Restrictive Trade Practices) చట్టాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1969 2) 1970
3) 1968 4) 1971

40. మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు పునాదులు వేసిన పారిశ్రామిక తీర్మానం ఏది?
1) 1956 2) 1948
3) 1977 4) 1991

సమాధానాలు

1) 4	2) 4	3) 4	4) 3	5) 2
6) 3	7) 4	8) 4	9) 1	10) 2
11) 3	12) 2	13) 2	14) 4	15) 2
16) 1	17) 2	18) 2	19) 4	20) 4
21) 2	22) 3	23) 4	24) 1	25) 4
26) 2	27) 4	28) 1	29) 4	30) 4
31) 3	32) 1	33) 1	34) 1	35) 1
36) 2	37) 1	38) 2	39) 1	40) 2


N. Vijayender Reddy

GENERAL AWARENESS

1. Which of the following became the first video to hit 3 billion views on YouTube in August 2017?
   1) "Sorry" by Justin Bieber
   2) "Gangnam Style" by Psy
   3) "See You Again" by Wiz Khalifa
   4) "Blank Space" by Taylor Swift
   5) "Despacito" by Luis Fonsi
2. Which former RBI Governor is the author of the book "I Do What I Do"? (The book will be launched in September 2017)
   1) D. Subbarao
   2) Dr. Y.V. Reddy
   3) C. Rangarajan
   4) Raghuram Rajan
   5) Bimal Jalan
3. Which State government has formed "Maa" Committees to check mid-day meals quality in schools?
   1) Punjab 2) Haryana
   3) Uttar Pradesh 4) Bihar 5) Madhya Pradesh
4. Who was elected as the Chairman of FIFA governance committee in May 2017?
   1) Justice Manmohan Singh
   2) Justice V.K. Shali
   3) Justice Suresh Kait
   4) Justice Mukul Mudgal
   5) Justice G.P. Mittal
5. Who was appointed the chairman of National Commission for Minorities (NCM) in May 2017?
   1) Syed Ghayorul Hasan Rizvi
   2) George Kurian
   3) Sunil Singhi
   4) Vada Dasturji Khurshed
   5) None of these
6. Which Hindi actor was honored with the Master Dinanath Mangeshkar Award in April 2017?
   1) Shah Rukh Khan
   2) Salman Khan
   3) Aamir Khan
   4) Akshay Kumar
   5) Anupam Kher
7. Who won the 2017 Pulitzer Prize in fiction for the book "The Underground Railroad"?
   1) C.E. Morgan
   2) Colson Whitehead
   3) Adam Haslett 4) Kelly Link
   5) Margaret Verble



BANK
POs, Clerks
Groups

8. As per an IMF report India will overtake which of the following countries in 2022 as the world's fourth largest economy?
   1) USA 2) China 3) Japan
   4) Germany 5) U.K.
9. Yusra Mardini was appointed as UNHCR Goodwill Ambassador in April 2017. She belongs to:
   1) Turkey 2) Yemen
   3) Syria 4) Greece
   5) Lebanon
10. September 28th marks the death anniversary of Louis Pasteur. It is observed as:
    1) World Tuberculosis Day
    2) World Rabies Day
    3) World Heart Day
    4) World Kidney Day
    5) World Health Day
11. The International Council on Monuments and Sites (ICOMOS) has its headquarters at:
    1) Paris 2) Vienna 3) Rome
    4) Venice 5) The Hague
12. The Executive Secretary of the United Nations Framework Convention on Climate Change (UNFCCC) visited India recently. Her name is:
    1) Christiana Figueres
    2) Patricia Espinosa
    3) Federica Mogherini
    4) Sylvie Goulard
    5) Annick Girardin
13. Pudong International Airport is located in which of the following cities?
    1) Seoul 2) Beijing
    3) Shanghai 4) Hongkong
    5) Tokyo
14. Who is the author of the book "On Balance: An Autobiography"?
    1) Justice Anna Chandy
    2) Justice Leila Seth
    3) Justice Fathima Beevi
    4) Justice Sujata Manohar
    5) None of these
15. Which of the following topped the International Institute for Management Development's (IMD) World Competitiveness list released in June 2017?
    1) Hong Kong
    2) Switzerland 3) Singapore
    4) USA 5) Netherlands
16. Where are the headquarters of the World Water Council?
    1) Zurich, Switzerland
    2) Frankfurt, Germany
    3) Marseille, France
    4) Nairobi, Kenya
    5) Sochi, Russia

KEY

1) 5	2) 4	3) 3	4) 4
5) 1	6) 3	7) 2	8) 4
9) 3	10) 2	11) 1	12) 2
13) 3	14) 2	15) 1	16) 3

పక్కా ప్రణాళికతో పది గ్రేడ్ పాయింట్లు


యార్లగడ్డ వనంరాజు
స్కూల్ అసిస్టెంట్,
జీహెచ్ఎస్.

పదో తరగతిలో పది గ్రేడ్ పాయింట్లు సాధించాలంటే విద్యార్థులు ఇప్పటి నుంచే పక్కా ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి. మ్యాథమెటిక్స్ సబ్జెక్టుకు సంబంధించి విద్యార్థులు ముఖ్య భావనలపై దృష్టి సారించాలి. నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలోని ప్రశ్నపత్రంపై అవగాహన పెంపొందించుకోవాలి.

పదో తరగతి
మ్యాథమెటిక్స్
ప్రత్యేకం

అధ్యాయాల విశ్లేషణ: పదో తరగతి గణితంలో మొత్తం 14 అధ్యాయాలున్నాయి. 1 నుంచి 7 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-1గా, 8 నుంచి 14 వరకు ఉన్న అధ్యాయాలను పేపర్-2గా పేర్కొన్నారు.

పేపర్-1:
1. వాస్తవ సంఖ్యలు; 2. సమితులు; 3. బహుపదులు; 4. రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత; 5. వర్గ సమీకరణాలు; 6. శ్రేఢులు; 7. నిరూపక రేఖాగణితం.

పేపర్-2:
8. సరూప త్రిభుజాలు; 9. వృత్తానికి స్పర్శ రేఖలు- ఛేదన రేఖలు; 10. క్షేత్రమితి; 11. త్రికోణమితి; 12. త్రికోణమితి అనువర్తనాలు; 13. సంభావ్యత; 14. సాంఖ్యకశాస్త్రం.

- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం అధ్యాయాలు సాధారణ విద్యార్థికి కూడా సులువుగా అర్థమవుతాయి. శ్రేఢులు, సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు, క్షేత్రమితి, త్రికోణమితి అధ్యాయాలు క్లిష్టమైనవి.
- రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, నిరూపక రేఖాగణితం, క్షేత్రమితి అధ్యాయాల్లో ఎక్కువ మార్కులు సాధించడానికి ఆస్కారం ఉంటుంది.
- పబ్లిక్ పరీక్షల్లో రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత, వర్గ సమీకరణాలు, సాంఖ్యకశాస్త్రం అధ్యాయాల నుంచి మాత్రమే గ్రాఫ్ సమస్యలు ఇస్తారు. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు అధ్యాయాల నుంచి మాత్రమే నిర్మాణ సమస్యలు వస్తాయి. సరూప త్రిభుజాలు, వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదనరేఖలు అధ్యాయాల నుంచి సిద్ధాంతాలు, సిద్ధాంత అనువర్తనాలను ఇస్తారు. సీసీఈ విధానం ప్రకారం ప్రశ్నపత్రంలో ఏ అధ్యాయం నుంచైనా, ఏ సమస్యనైనా అడగొచ్చు. అందువల్ల విద్యార్థులు తప్పనిసరిగా అన్ని అధ్యాయాలను అధ్యయనం చేయాలి.

అధ్యాయాలు-ముఖ్యమైన భావనలు


1. **వాస్తవ సంఖ్యలు:** అకరణీయ సంఖ్యల్లో ఏవి అంతమయ్యే దశాంశాలో, ఏవి అంతం కాని ఆవర్తన దశాంశాలో కనుక్కోవడం, $\sqrt{2}, 5-\sqrt{3}, 3\sqrt{2}, \sqrt{2}+\sqrt{3}$ మొదలైనవి కరణీయ సంఖ్యలు అని నిరూపించే విధానం, మూడు సంవర్గమాన న్యాయాలు - వాటి నిరూపణ, వాటిపై సమస్యలు.
2. **సమితులు:** సమితులు-రకాలు, సమితుల సమ్మేళనం, ఛేదనానికి సంబంధించిన సమస్యలు.
3. **బహుపదులు:** వర్గ బహుపదులు-రేఖాచిత్రాలు, వర్గ, ఘన బహుపదుల గుణకాలకు, శూన్యాలకు మధ్య సంబంధం. బహుపదుల భాగహార నియమ సమస్యలు.
4. **రెండు చలరాశుల్లో రేఖీయ సమీకరణాల జత:** గ్రాఫ్ పద్ధతి, ప్రతిక్షేపణ పద్ధతి, చలరాశి తొలగింపు పద్ధతుల ద్వారా రేఖీయ సమీకరణాల జత సాధన కనుక్కొనే సమస్యలు.
5. **వర్గ సమీకరణాలు:** వర్గ సమీకరణాన్ని సాధించే సమస్యలు, గ్రాఫ్ పద్ధతి, కారణాంక పద్ధతి, వర్గాన్ని పూర్తి చేయడం ద్వారా సాధించే పద్ధతి, వాటి అనువర్తన సమస్యలు.
6. **శ్రేఢులు:** nవ పదం, n పదాల మొత్తం కనుక్కొనే అంకశ్రేఢి, గుణశ్రేఢి సమస్యలు.
7. **నిరూపక రేఖాగణితం:** రెండు బిందువుల మధ్య దూరం, విభజన సూత్రం, త్రిభుజ వైశాల్యం సూత్రాలపై ఇచ్చే సమస్యలు.
8. **సరూప త్రిభుజాలు:** ప్రాథమిక అనుపాత సిద్ధాంతం, పైథాగరస్ సిద్ధాంతం, వాటి అనువర్తన సమస్యలు, రేఖాఖండాన్ని m:n నిష్పత్తిలో విభజించే నిర్మాణం.
9. **వృత్తానికి స్పర్శరేఖలు-ఛేదన రేఖలు:** వృత్తానికి స్పర్శరేఖలు గీసే నిర్మాణం, అల్ప, అధిక వృత్త ఖండ వైశాల్యాన్ని కనుక్కోవడం.
10. **క్షేత్రమితి:** ఘనాకార వస్తు సముదాయ ఉపరితల వైశాల్యం, ఘన పరిమాణం సమస్యలు.
11. **త్రికోణమితి:** త్రికోణమితి నిష్పత్తులు-సమస్యలు, త్రికోణమితీయ సమీకరణాలు-సమస్యలు.
12. **త్రికోణమితి అనువర్తనాలు:** త్రికోణమితి నిష్పత్తులను ఉపయోగించి శిఖరం, స్తంభం ఎత్తు, నది వెడల్పు, దూరాలు కనుక్కోవడం
13. **సంభావ్యత:** నాణేలు, పాచికలు, పేకముక్క కార్డులకు సంబంధించిన వివిధ రకాల ఘటనల సంభావ్యత సమస్యలు.
14. **సాంఖ్యక శాస్త్రం:** వర్గీకృత దత్తాంశం సగటు, మధ్యగతం బాహుళకాన్ని కనుక్కొనే సమస్యలు, ఓజీవ్ వక్రం నుంచి మధ్యగతాన్ని కనుగొనే గ్రాఫ్ సమస్య.


ప్రిపరేషన్ ఇలా..

- గత పబ్లిక్ పరీక్ష పత్రాలను పరిశీలించి ఎక్కువ సమస్యలు వచ్చే అధ్యాయాలు, వాటిలోని ముఖ్యమైన సమస్యలు, ప్రశ్నల సరళిని, మార్కుల వెయిటేజీని గుర్తించి ప్రిపరేషన్ ప్రారంభించాలి.
- ప్రతి అధ్యాయంలోని సూత్రాలు, నిర్వచనాలను ఒక నోట్‌బుక్‌లో రాసి పెట్టుకుని తరచూ చదువుకుంటూ ఉండాలి.
- వాస్తవ సంఖ్యలు, సమితులు, సంభావ్యత, సాంఖ్యక శాస్త్రం లాంటి సులువైన అధ్యాయాల్లోని సమస్యలన్నింటిని ప్రాక్టీస్ చేయాలి. కష్టమైన అధ్యాయాల నుంచి కనీసం ముఖ్యమైన సమస్యలను సాధన చేయాలి.
- సీసీఈ విధానంలో గణితం విద్యా ప్రమాణాలైన సమస్య సాధన, కారణాలు చెప్పడం, నిరూపణ చేయడం, వ్యక్తపరచడం, అనుసంధానం, దృశ్యీకరణ, ప్రాతినిధ్యపరచడం విభాగాల కింద ప్రశ్నపత్రంలో ఇచ్చే ప్రశ్నల గురించి అవగాహన చేసుకోవాలి. ఇందుకోసం గణిత ఉపాధ్యాయుడి సహకారం తీసుకోవాలి.
- గ్రాఫ్, నిర్మాణం సమస్యలు, సిద్ధాంతాలు కచ్చితంగా వస్తాయి. వాటికి సంబంధించిన అన్ని సమస్యలను సాధన చేయాలి.
- ప్రతి అధ్యాయంలోని బిట్స్‌తోపాటు ఏపీఆర్‌జేసీ, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల గత ప్రశ్నపత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి








ఇక్కడ రంగులలో ఉన్న బొమ్మల నీడలు రెండో వైపున ఉన్నాయి. దేని నీడ ఏదో కనుక్కుని జత కలపండి.

నాన్నా చెప్పవా?

గాలి కింది పొరల్లో ఓజోన్ ఉండటం మంచిది కాదా?

భూగోళాన్ని ఆవరించి ఉన్న వాతావరణాన్ని ట్రోపో ఆవరణం, స్ట్రాటో ఆవరణం, ఐనో ఆవరణం అనే మూడు ప్రధాన భాగాలుగా విభజించారు. వీటిలో ట్రోపో ఆవరణం నేల నుంచి 10 మైళ్ల ఎత్తు దాకా వ్యాపించి ఉంటే, స్ట్రాటో ఆవరణం దీనిపై భాగంలో ఉంది. ఈ రెండు మండలాల్లోనూ ఓజోను ఉన్నప్పటికీ ట్రోపో ఆవరణంలోని ఓజోను జీవులకు హానికలిగిస్తే, స్ట్రాటో ఆవరణంలోని



ఓజోను మాత్రం మొత్తం జీవ జాతికి ఒక పెద్ద రక్షణ కవచంలా నిలుస్తోంది. మూడు ఆక్సిజన్ పరమాణువులతో రూపొందే ప్రత్యేకమైన ఆక్సిజన్ అణువునే ఓజోన్ అంటారు. భూగోళంపై 10 మైళ్ల ఎత్తు నుంచి మొదలుపెట్టి 30 మైళ్ల ఎత్తుదాకా ఉన్న వాతావరణంలో పెద్ద మొత్తంలో ఉన్న ఓజోన్ వాయువు సూర్యుడి నుంచి వచ్చే అతినీలలోహిత కిరణాల వంటి కొన్ని ప్రమాదకరమైన కిరణాలను అడ్డుకుని, మొత్తం ప్రాణికోటికి మేలు చేస్తోంది. ఒకవేళ ఓజోన్ వాయువు ఈ పని చేయనట్లయితే భూమిపై సంచరించే జీవులలో చర్మ క్యాన్సరు, కంటికి సంబంధించిన జబ్బులు, మరికొన్ని ఇతర వ్యాధులు అపారంగా పెరుగుతాయి. వ్యాధినిరోధక శక్తి బాగా దెబ్బతింటుంది. నేలపై పెరిగే సోయాబీన్ వంటి కొన్ని పంటలు బాగా దెబ్బతినడమే గాక, సముద్రంలో మొత్తం ఆహార చక్రాలకు మూలాధారమైన ఫైటో ప్లాంక్టన్ అనే చిరుమొక్కల పెరుగుదల కూడా బాగా తగ్గిపోతుంది. దాని పర్యవసానం జలచరాలపై చాలా తీవ్రంగా ఉంటుంది. ఆ విధంగా వాతావరణం పై పొరలోని ఓజోన్ వాయువు మన భూగోళానికి మేలు చేస్తుంటే, కింది పొరల్లోని ఓజోన్ వాయువు మాత్రం మనుషుల ఆరోగ్యానికి, పంటలకు హాని చేసే ఓ కాలుష్య కారకంగా నిలుస్తోంది. అయితే కింది పొరల్లో ఉన్నప్పటికీ, పై పొరలో ఉన్నప్పటికీ ఓజోన్‌కి సంబంధించిన రసాయనిక ధర్మాలలో మాత్రం ఎలాంటి మార్పు ఉండదు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

hippo	b	o	o	t	i	e	s	i	g
bridge	b	a	h	u	v	a	q	n	o
forest	a	h	i	p	p	o	m	e	e
finger	s	t	e	k	c	i	r	c	l
dragon	m	e	f	i	n	g	e	r	c
bicycle	d	r	a	g	o	n	w	v	y
cricket	i	b	r	i	d	g	e	l	c
booties	z	m	d	s	a	n	w	s	i
	l	p	f	o	r	e	s	t	b



దారి చూపండి

బయట ఉన్న కాకరకాయ మధ్యలో ఉన్న ఉల్లి, టమాటా, వంకాయల దగ్గరకు వెళ్ళాలి. దారి చూపండి



చుక్కలు కలపండి.. రంగులు వేయండి




మీకు తెలుసా?

పులులు వేటాడటంకోసం సూర్యాస్తమయం కావాలని ఎదురుచూస్తాయి



దవడలకున్న అనుకూలత వల్ల పాములు తమ తలకన్నా పెద్ద జంతువులను కూడా తింటాయి.



అమెరికాలో సరస్సుల్లో ఏటా ఈతగాళ్లకు దొరికే గోల్ఫ్‌బాల్స్ విలువ లక్షాయాభైవేల డాలర్లు



అలారం తయారు చేసిన తొలిరోజుల్లో కేవలం ఉదయం నాలుగు గంటలకు మాత్రమే మోగేది



‘అమ్మానాన్న’కు జ్వరం


ఆశ్రమంలో ఉన్న మతిస్థిమితంలేని వ్యక్తులు


ఇటీవల నిర్వహించిన వైద్యశిబిరం

- సీజనల్ వ్యాధుల బారిన అమ్మానాన్న అనాథాశ్రమం
- విషజ్వరాలతో అనాథలు విలవిల
- ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించలేని నిర్వాహకులు

చౌటుప్పల్ :

‘అమ్మానాన్నకు’ జ్వరం వచ్చింది. విషజ్వరాల బారిన పడి విలవిలలాడుతున్నారు. అయినా ప్రైవేట్ వైద్యం చేయలేదని స్థితిలో నిర్వాహకులు ఉన్నారు. ఇది చౌటుప్పల్‌లోని అమ్మానాన్న అనాథాశ్రమం దుస్థితి. ఇక్కడ మతిస్థిమితం కోల్పోయి రోడ్ల వెంట తిరుగుతూ చెత్త కుప్పలలో దొరికింది తింటూ కాలం వెళ్లదీసే ఎందరో ఆ ఆశ్రమంలో సేదతీరుతున్నారు. ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ ఆశ్రమంలో ప్రస్తుతం 400 మంది ఉంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మతిస్థిమితం కోల్పోయిన, మానసిక రోగులకు ఇక్కడ ఆశ్రయం లభిస్తోంది. కాగా ఇక్కడ ఉంటున్న అనేక మంది విషజ్వరాలతో బాధపడుతున్నారు. ఉన్నవారందరినీ ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లలేక, ప్రైవేటుగా వైద్యం చేయించే స్థోమత లేక నిర్వాహకులు నానా అవస్థలు పడుతున్నారు.

తీవ్రమవుతున్న విషజ్వరాలు, అంటువ్యాధులు

ఆశ్రమంలో ప్రస్తుతం నాలుగు వందల మంది ఉన్నారు. వీరిలో కొద్ది మంది తప్ప మిగిలిన వ్యక్తులంతా నోటితో ఏదీ చెప్పలేని స్థితిలో ఉన్నవారే. తాము ఏం చేస్తున్నాము, ఏమవుతుందన్న విషయాన్ని గుర్తించలేని స్థితిలో ఉన్న వీరందరికీ సీజనల్ వ్యాధులు సోకాయి. ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తున్నాయి. ఈ ప్రభావం రెండుమూడు రోజుల్లోనే ఆశ్రమమంతా వ్యాపించింది. వీరందరికీ చికిత్స చేయించాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వాస్పత్రికి వీరిని తీసుకెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రి వైద్యులు క్యాంపు ఏర్పాటు చేశారు. పరిస్థితి తీవ్రతను వివరించారు. తక్షణమే అందరికీ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

ప్రభుత్వమే వైద్యులను నియమించాలి



ప్రస్తుత పరిస్థితుల్లో అనాథలకు అన్నం పెట్టడమే కష్టంగా మారింది. ఇక వైద్యం అందించాలంటే ఆర్థిక స్థోమత సరిపోవడం లేదు. వైద్యం అందడంలో జాప్యం జరిగితే పరిస్థితి మరింతగా విషమించనుంది. ప్రభుత్వం వైద్యులను ఇక్కడ నిరంతరం ఉండేలా చర్యలు తీసుకోవాలి.

గట్టు శంకర్, ఆశ్రమ నిర్వాహకుడు

బయటకు తీసుకెళ్లలేని పరిస్థితి..

అంటువ్యాధులకు గురైనవారికి చికిత్స చేయించేందుకు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లాలి. కానీ వందలాది మందిని బయటకు తీసుకెళ్లలేని పరిస్థితి. ఆశ్రమం నుంచి బయటకు వెళితే ఉరుకులు, పరుగులు పెట్టే అవకాశాలు ఉన్నాయి. దీంతో ఆశ్రమంలోనే వైద్యం చేయిస్తున్నారు. ప్రభుత్వం స్పందించకుంటే చాలామంది ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొంటున్నారు.

బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా మార్చాలి

- కలెక్టర్ అనితారామచంద్రన్


మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్

సాక్షి, యాదాద్రి : స్వచ్ఛభారత్, సంపూర్ణ పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా 2018 జూన్ 2 నాటికి యాదాద్రిభువనగిరిని బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం స్థానిక వెన్నెల కళాశాలలో జరిగిన జిల్లా ఐకేపీ, ఉపాధిహామీ, జిల్లా పంచాయతీ కార్యాలయ క్షేత్ర సిబ్బందికి స్వచ్ఛభారత్ కార్యక్రమాల అమలుపై ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే ఏడు జిల్లాలను ఓడీఎఫ్ జిల్లాలుగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ అక్టోబర్ 2లోగా 100 మరుగుదొడ్లు, జనవరి 26లోగా మరో 100, జూన్ 2..2018 లోగా మిగిలిన లక్ష్యాన్ని పూర్తి చేసి జిల్లాలో 330 గ్రామపంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఎంపిక చేసుకున్న గ్రామాల్లో మహిళా సంఘాలు, యువతకు అవగాహన కల్పించాలని సూచించారు. అంతకుముందు జ్యోతి ప్రజ్వలన చేసి ఆమె కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీ జి.రవినాయక్, డీఆర్‌డీఓ వెంకట్రావ్, అధికారులు వసంతకుమారి పాల్గొన్నారు.

ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలి

బలహీన వర్గాల విద్యార్థులు ప్రభుత్వ ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకొని విద్య, ఆర్థిక, సామాజికంగా అభివృద్ధి చెందాలని కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఎయిడెడ్, మండల, జిల్లా పరిషత్, మినీ గురుకుల పాఠశాలలు, వసతి గృహాలు, కేజీబీవీ విద్యార్థులకు ప్రీ మెట్రిక్ ఉపకార వేతనాలు మంజూరైన సందర్భంగా ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ప్రభుత్వం అందజేస్తున్న ఉపకార వేతనాలు, విద్యార్థులకు ఎంతగానో దోహదపడతాయన్నారు. విద్యార్థులకు అందించే సన్నబియ్యంపై ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం ఇవ్వరాదని, నాణ్యమైన ప్రమాణాలతో విద్యార్థులకు ఆహార పదార్థాలను అందించాలని సూచించారు. పాఠశాలలో వంట గదులకు ప్రాధాన్యత ఇచ్చి వాటి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. సమావేశంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మంగ్తానాయక్, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ అనితారామచంద్రన్

18,19 తేదీల్లో బతుకమ్మ చీరల పంపిణీ

సాక్షి, యాదాద్రి : సెప్టెంబర్ 18,19 తేదీల్లో జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. శనివారం సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీసింగ్ బతుకమ్మ చీరల పంపిణీపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామస్థాయిలో కులాలకు అతీతంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించామన్నారు. వచ్చే నెల 14,15 తేదీల్లో జిల్లాకు బతుకమ్మ చీరలు వస్తున్నాయని వీటిని భద్రపరిచేందుకు ప్రాంతాల వారీగా గోదాంలను గుర్తించినట్లు చెప్పారు. స్థానిక ప్రజాప్రతినిధులు చీరల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జేసీ జి.రవినాయక్, డీఆర్‌డీఓ వెంకట్రావ్, పౌర సరఫరాల జిల్లా అధికారి సంధ్యారాణి, చేనేత జౌళిశాఖ జిల్లా అధికారి పద్మ పాల్గొన్నారు.

‘యాదాద్రి’ ఆలయంలో నిత్య పూజలు


ఆలయంలో సేవను నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరికొండ (ఆలేరు) : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శనివారం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు నిత్య కైంకర్యాలను ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలోని ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఇందులో భాగంగా తులసీ అర్చన, సుదర్శనహోమం, నిత్యకల్యాణం, సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. పంచసూక్తాలతో, వేదమంత్రాలతో వెండిజోడు సేవలను వైభవంగా నిర్వహించారు. స్వామి, అమ్మవార్లకు పంచామృతాలతో అభిషేకించారు. పట్టువస్త్రాలను ధరింపజేశారు. అలాగే వేకువజామున స్వామి అమ్మవార్లకు ఆరాధన, బాలబోగం వంటి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లందీగళ్ లక్ష్మీనరసింహాచార్యులు, ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యులు, అర్చకులు, కాండూరి వెంకటాచార్యులు, మంగళగిరి నరసింహమూర్తి, కాండూరి శ్రీనివాసాచార్యులు, అధికారులు రఘు, వెంకటేశ్వర్లు, సింహాచార్యులు పాల్గొన్నారు.

• పొంగిపొర్లుతున్న మూసీ


భట్టుగూడెం వద్ద పొంగుతున్న మూసీ


వలిగొండ వద్ద...

హైదరాబాద్‌లో కురిసిన భారీ వర్షానికి ఉప్పొంగిన మూసీలో విషతుల్యమైన నురగలు జిల్లాను ముంచెత్తాయి. బీబీనగర్, వలిగొండ వద్ద మూసీ ఉధృతంగా ప్రవహిస్తోంది.

– సాక్షి యాదాద్రి/బీబీనగర్/వలిగొండ


బీబీనగర్ మండలం భట్టుగూడెం వద్ద మూసీ ప్రవాహం



హలో సాక్షి..

ఆలేరు 9948538525
ఆలేరు రూరల్ 9912195211
రాజాపేట 9490045662
ఆత్మకూర్ (ఎం) 7995650189
మోత్కూరు 9010047488
యాదగిరిగుట్ట 9966783815
యాదగిరికొండ 9010133004
అడ్డగూడూరు 9908516285
మోటకొండూరు 9703964689



ఆలేరు : వరంగల్-హైదరాబాద్(163) జాతీయ రహదారిపై ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దిగువన కోసుకుపోయి ప్రమాదకరంగా మారింది. తక్షణమే పూడ్చివేయాలని వాహనాదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 99485 38525

గోదాం రెడీ

- రూ.మూడుకోట్ల వ్యయంతో నిర్మాణం
- అన్నదాతలకు ఎంతో ప్రయోజనకరం
- రైతుబంధు పథకం ద్వారా ధాన్యం నిల్వచేసుకునే అవకాశం



పాటిమట్లలో నిర్మించిన గోదాం

మోత్కూరు :

మండలంలోని పాటిమట్ల గ్రామంలో మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన గోదాం అందుబాటులోకి వచ్చింది. పనులు పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంది. నాబార్డు నిధులు రూ.మూడు కోట్ల వ్యయంతో చేపట్టిన ఐదు వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాంను ప్రభుత్వం మంజూరు చేసింది. 06-02-2016న స్థానిక ఎమ్మెల్యే గాదరికిషోర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామంలోని నువ్వులబండ ప్రాంతంలో సర్వే నంబర్ 232లోని 4.05 ఎకరాల స్థలంలో దీని నిర్మాణ పనులు చేపట్టారు. వ్యవసాయశాఖ ఇంజనీరింగ్ విభాగం నిర్మాణ పనులను పర్యవేక్షిస్తుంది.

రైతులకు ఎంతో ప్రయోజనం

ఈ గోదాంతో రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. అనేక ఇబ్బందులు ఎదుర్కొని పంట పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారు. వచ్చిన ధరకు పంటను అమ్ముకొని నష్టపోతున్నారు. ఇకపై ఈ సమస్య ఉండదు. మద్దతు ధర తక్కువగా ఉన్నప్పుడు రైతు ధాన్యాన్ని ఈ గోదాంలో నిలువచేసుకోవచ్చు. ధరలు పెరిగిన తర్వాత విక్రయించుకునే వెసులుబాటు ఉంటుంది. గోదాంలో నిలవ్వచేసిన రైతుల పంటలకు రైతు బంధు పథకం కింద ధాన్యం విలువలో 70 శాతం రుణాన్ని ఇస్తారు. దీనికి మూడు నుంచి ఆరు నెలల వరకు వడ్డీ ఉండదు. దాంతో రైతుల అవసరాలు తీరతాయి. గోదాం నిర్మాణం పూర్తి కావడంతో చుట్టపక్కల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్ బాక్స్

వాటర్‌ప్లాంట్ ఏర్పాటుకు హామీ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తుక్కాపురం గ్రామంలో నీటిశుద్ధి యంత్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి శనివారం హామీ ఇచ్చారు. గ్రామ సర్పంచ్ చిక్కిరి మంగమ్మరవి గ్రామంలో సీసీ రోడ్డు, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి వాటర్‌ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. అందుకు స్పందించిన ప్రభుత్వ విప్ దానిని ఏర్పాటు చేయనున్నట్లు హామీ ఇచ్చారు.

అనాథవృద్ధుడిని ఆశ్రమంలో చేర్చిన ఎస్‌ఐ

రాజాపేట : రాజాపేట మండల కేంద్రంలో ఉం టున్న ఓ అనాథ వృద్ధుడిని ఎస్‌ఐ బీసన్న శుక్రవారం చౌటుప్పల్‌లోని అమ్మానాన్న ఆశ్రమంలో చేర్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ సేవలను పలువురు అభినందించారు.

ఘనంగా కాటమయ్య బోనాలు

యాదగిరిగుట్ట : యాదగిరిపలిలో గౌడ కులస్తులు శుక్రవారం కాటమయ్య దేవుడికి బోనాలను సమర్పించారు. బోనాలను తీసుకెళ్లి సమర్పించారు. సీస కృష్ణగౌడ్, కోల వెంకటేష్‌గౌడ్, మిట్ట మధుగౌడ్, దుర్గపతి కృష్ణ, సూదగాని నర్సింహ, మిట్ట బాలస్వామి, రాంనర్సయ్య పాల్గొన్నారు.

రామానుజచార్యుల జయంతి

మోత్కూరు : మోత్కూరు మండల కేంద్రంలో శనివారం డాక్టర్ దేవులపల్లి రామానుజాచార్యుల శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలువేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కోమటి మత్స్యగిరి, చేతరాశి వెంకన్న, బుంగపట్ల ప్రభాకర్, చొల్లేటి సోమేశ్వర్, దొంతోజు సతీష్‌చారి, కోమటి జనార్దన్, మన్నె నర్సింహ, బుర్ర శ్రీనివాస్, నవీన్‌చారి, శ్రీకాంత్, వెంకటేశ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలో పండ్లు, బ్రెడ్‌ల పంపిణీ

అడ్డగూడూరు : మండల పరిధిలోని జానకీపురం అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం క్రీస్తు సంఘం మండల ఫాస్టర్ల అధ్యక్షు డు దడిద ప్రభుదాస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీలోని పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లను అందజేశారు. తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు చంద్రశేకర్, ప్రభాకర్, పరంజ్యోతి, గౌరవాధ్యక్షుడు ప్రభుదాస్, డానియల్, బాపు, సా మేల్, అబ్రహమ్ కోర్నలి మహేష్, సాయిలు, ఉపేంద్ర పాల్గొన్నారు.

ప్యూరిఫికేషన్‌తో సమస్యలు దూరం

యాదగిరిగుట్ట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన భూ రికార్డుల ప్యూరిఫికేషన్ ద్వారా సమస్యలు పరిష్కారమవుతాయని డీఆర్‌ఓ మ హేందర్‌రెడ్డి అన్నారు. శనివారం యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి, పహా ణీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ రికార్డుల ప్రక్షాళనతో నిత్యం భూ సమస్యలు, రికార్డుల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదని చెప్పారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఇప్పటికే క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామస్థాయిలో రికార్డులను సరిచేస్తున్నట్లు తెలిపారు. వారం రోజుల్లో యాదగిరిగుట్ట మండలంలోని ఐదు గ్రామాలను పూర్తి రెవెన్యూ ప్యూరిఫికేషన్ గ్రామాలుగా ప్రకటిస్తామని వెల్లడించారు. తహసీల్దార్ రామకృష్ణ, డీటీ, ఆర్‌ఐ పాల్గొన్నారు.

రామచంద్రారెడ్డి సేవలు మరువలేనివి

ఆలేరు : సమసమాజ నిర్మాణంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఆరుట్ల రాంచంద్రారెడ్డి కృషి మరువలేనిదని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొలనుపాకలో శనివారం ఆరుట్ల రాంచంద్రారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఐలి సత్తయ్య, చెక్క వెంకటేశ్, సొంటెం సోములు, ఆరుట్ల సుశీలాదేవి, బొజ్జ సోమలింగం, జానమ్మ, పేరపు రాములు పాల్గొన్నారు.

ఆశయసాధనకు కృషి చేయాలి

రాజాపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి ఆశయసాధనకు కృషి చేయాలని సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాటయోధుడు ఆరుట్ల రామచంద్రారెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆరుట్ల ఫౌండేషన్ నిర్వాహకులు సుశీలాదేవి, ఊట్కూరి అశోక్‌గౌడ్, సొంటెం సోములు, శ్రీధర్ పాల్గొన్నారు.

జిల్లా కౌన్సిల్‌ను జయప్రదం చేయాలి

మోటకొండూర్ : సెప్టెంబర్ 10వ తేదీన మోటకొండూర్ మండల కేంద్రంలో అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఆ సంఘం నాయకులు కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య, డివిజన్ నాయకులు పిన్నపురెడ్డి రాఘవరెడ్డి, నాయకులు నేరెడి స్వామి, కళ్లెం బాలనర్సయ్య, మత్స్యగిరి, ఆర్ జనార్దన్, బేజాడి కుమార్, దడిగ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట పట్టణ పరిధిలోని యాదగిరిపల్లిలో గల హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీలో పని చేస్తున్న గ్యాస్ డెలివరీ బాయ్స్, ఆఫీస్ సిబ్బందికి ప్రభుత్వం ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీస శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఈనెల 29న భువనగిరిలో జరిగే టీమాస్ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. కానుగంటి నర్సింగ్‌రావు, అయిలయ్య, అంకం మల్లేష్, బాలయ్య, గోపి, నర్సింహ, ఎల్లేష్, నాగరాజు, కుమార్, బంగారి, రాజు, అశోక్, శ్రీశైలం, కిషన్, జానీ తదితరులున్నారు.


రెండు బైక్‌లు ఢీ..

ఒకరి పరిస్థితి విషమం

మోత్కూరు : రెండు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరి పరిస్థితి విషమంగా మారిన సంఘటన మోత్కూరు మండల కేంద్రంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. మండలంలోని డి.రేపాక గ్రామానికి చెందిన ఎల్లయ్య తన బైక్‌పై మోత్కూరుకు వస్తున్నాడు. ఇదే సమయంలో ఆజీంపేట గ్రామానికి చెందిన పండుగ యాదగిరి మోత్కూరు నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక సబ్‌స్టేషన్ ఎదురుగా రెండు బైక్‌లు ఢీ కొట్టాయి.దీంతో ఎల్లయ్య తలకు తీవ్ర గాయమైంది. ఈయన్ని చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించారు.

లోకల్ వాయిస్

పరిహారం అందించాలి



మోత్కూరు : రెండునెలల క్రితం వ్యవసాయ బావివద్ద మేత మేస్తూ ట్రాన్స్‌ఫార్మర్ ఎర్తువైరు కాలుకు తగిలి కరెంట్‌షాక్‌తో పాడిఆవు, దూడ అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ సుమారు 65 వేలు ఉంటుంది. దాంతో అన్ని ధ్రువపత్రాలతో ట్రాన్స్‌కో ఏడీకి పరిహారం కోసం దరఖాస్తు చేసినా ఇప్పటి వరకు ఇవ్వలేదు.

- గుండ్లపెల్లి రాజిరెడ్డి, రైతు అనాజిపురం

కౌంటర్ ఏర్పాటు చేయాలి



మోత్కూరు : స్థానిక బస్టాండ్‌లో విద్యార్థుల కోసం బస్‌పాస్ కౌంటర్ ఏర్పాటుచేయాలి. మోత్కూరు, ఆత్మకూరు, అడ్డగూడూర్, గుండాల, శాలిగౌరారం మండలాలకు చెందిన సు మారు 15 వందల మంది విద్యార్థులు మోత్కూరులో వివిధ పాఠశాలలకు, ఇంటర్, డిగ్రీ కాలేజీలకు చెందిన విద్యార్థులు ఆర్టీసీ బస్సులో వచ్చివెళ్తుంటారు. వీరు ఇబ్బంది పడుతున్నారు.

- బుర్ర శ్రీనివాస్‌గౌడ్, మోత్కూరు

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో

కల్యాణలక్ష్మి చెక్కులు మంజూరు

ఆత్మకూరు(ఎం) : ఆత్మకూరు(ఎం) మండలానికి 26 కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు మంజూరైనట్లు తహసీల్దార్ జూలూరు నర్సింహ శనివారం తెలిపారు. ఇందులో 24 కల్యాణలక్ష్మి, 2 షాదీముభారక్ ఉన్నట్లు అన్నారు.

ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణ హర్షణీయం

మోత్కూరు : ఓబీసీ రిజర్వేషన్లను గ్రూప్‌ల వారీగా వర్గీకరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంపై బీసీ విద్యార్థి సంఘం రాష్ట్రకార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. శనివారం మోత్కూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఓబీసీ రిజర్వేషన్ల వర్గీకరణతో సమన్యాయం జరగనుందని అన్నారు. ఎలగందుల నరేష్, జెటంగి నరేష్, బోడ శ్రీకాంత్, మహ్మద్‌చాంద్ పాల్గొన్నారు.

సభను విజయవంతం చేయాలి

ఆలేరు : ఈ నెల 29న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగే టీమాస్ జిల్లా ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తెలంగాణ రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు కోరారు. మండల కేంద్రంలో శనివారం బైక్‌ర్యాలీ చేపట్టారు. జూకంటి పౌల్, మొరిగాడి రమేశ్, తమ్మడి పద్మారావు, నీలం వెంకటస్వామి, బాలరాజు పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : టీమాస్ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం మోత్కూరు మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎం.దేవేంద్రాచారి,సత్యనారాయణచారి, బొల్లు యాదగిరి, టి.వెంకటయ్య, రావుల మారయ్య, దడిపెల్లి సుదర్శన్, భిక్షపతి పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

యాదగిరిగుట్ట : టీమాస్ సభను విజయవంతం చేయాలని కోరుతూ యాదగిరిగుట్టలో శనివారం పోస్టర్లను ఆవిష్కరించారు. రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుర్వంగ శివలింగం పాపట్ల నరహరి, పులెపాక భిక్షపతి, బబ్బూరి పోశెట్టి, వెంకటేష్, కందుల మల్లేశం, యాదగిరి, బూడిద ఇస్తారి, పల్లపు వెంకటేష్, రాంచందర్, భవానిక్రాంతి పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు పింఛన్లు ఇవ్వాలి

ఆత్మకూరు(ఎం) : పదవీకాలం ముగిసిన ప్రతి సర్పంచ్‌కు గౌరవ వేతనంలో 50 శాతంను ప్రతినెలా పింఛన్ రూపంలో ఇవ్వాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు భాష బోయిన ఉప్పలయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సర్పంచ్‌లు బీసు చందర్‌గౌడ్, మల్లెల పర్వతాలు, పెంటయ్యగౌడ్, నాగుల రాజు, కావటి ఉప్పలయ్య, బొట్టు మల్లమ్మ, మంగమ్మరవి, ఉర్మిళాసోంరెడ్డి పాల్గొన్నారు.

పోలీసుల వద్ద గుర్తుతెలియని బాలుడు



ఆలేరు : ఆలేరు పోలీసులకు జనగామ జిల్లా పోలీసులు ఓ గుర్తుతెలియని బాలున్ని శనివారం అప్పగించారు. బాలుడి వయస్సు సుమారు 10 సంవత్సరాలు ఉంటుంది. తన పేరు అడిగితే గణేశ్ అని, తల్లిదండ్రులు చనిపోయారని, ఆలేరు గవర్నమెంట్ స్కూల్లో చదువుతున్నానని చెబుతున్నాడు. కాగా స్థానిక స్కూల్‌కు బాలుడిని తీసుకెళ్లి ఆరా తీయగా తమ పాఠశాలకు చెందిన విద్యార్థి కాదని ఉపాధ్యాయులు చెప్పారు. దీంతో పోలీసుస్టేషన్‌లోనే బాలుడిని ఉంచారు.

కొలువుదీరిన గణపయ్య

- భక్తిశ్రద్ధలతో గణేశ్ నవరాత్రులు

ఆలేరు :

ఆలేరు మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల వినాయక మండపాలు వేసి గణనాథుడిని విగ్రహాలకు పూజలు జరిపారు.

రాజాపేటలో..

రాజాపేట : మండలంలో వినాయక చవితిని ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండపాలను విద్యుత్ దీపాలు, మామిడి తోరణాలతో అలంకరించారు.

యాదగిరిగుట్టలో..

యాదగిరిగుట్ట : వినాయక చవితిని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వంగపల్లిలో గొంగిడి మహేందర్ రెడ్డి, సర్పంచ్ నిరోషజహంగీర్, యాదగిరిగుట్టలో ఎంపీపీ స్వప్న, జెడ్పీటీసీ కమలమ్మ, సర్పంచ్ స్వామి పాల్గొన్నారు.

మోత్కూరులో..

మోత్కూరు : వినాయక చవితిని శుక్రవారం మోత్కూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలో 150పైచిలుకు విగ్రహాలను ప్రతిష్ఠించారు.



ఆలేరు : పూజలు నిర్వహిస్తున్న శ్రీధర్‌రెడ్డి తదితరులు



యాదగిరిగుట్ట : కొత్తగుండ్లపల్లిలో..



ఆత్మకూరు(ఎం)లో..



అడ్డగూడూరులో...

భక్తిశ్రద్ధలతో పూజలు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో వినాయక చవితి పండుగను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో ముఖ్య కూడళ్ల వద్ద సుమారు 10 వినాయకుడి విగ్రహాల వరకు ఏర్పాటు చేశారు. వివిధ గ్రామాల్లో 115 విగ్రహాల వరకు ఏర్పాటు చేశారు.ఎంపీపీ భాగ్యశ్రీభానుప్రకాష్, జెడ్పీటీసీ మల్లేశం, సర్పంచ్ చందర్‌గౌడ్, శేఖర్‌రెడ్డి, ఎంపీటీసీ నర్సింహాచారి, దొంతరబోయిన భాస్కర్, కవిత పాల్గొన్నారు.

అడ్డగూడూరులో..

అడ్డగూడూరు : వినాయక చవితి పండుగ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వినాయక మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం పండ్లు, పూలతో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

మట్టి విగ్రహాలతో పర్యావరణాన్ని పరిరక్షించాలి

మోత్కూరు : వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని రెడ్‌క్రాస్ సొసైటీ యాదాద్రిభువనగిరి జిల్లా కన్వీనర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కె.ప్రభాకర్‌రెడ్డి, చేపూరి అనిల్, చింతల సత్యనారాయణరెడ్డి, మరియన్న, పంజాల రామకృష్ణ, గనగాని నర్సయ్య, గుండగోని రామచంద్రు పాల్గొన్నారు.

విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించాలి

మోటకొండూర్ : తెలంగాణ రాష్ట్రంలో సెప్టెంబర్ 17ను విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు శనివారం వినతి అందించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పీసరి తిరుమలరెడ్డి మాట్లాడుతూ విమోచన దినంగా ప్రకటించాలని డిమాండ్ చేసిన టీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మాటమార్చి మజ్లీద్ పార్టీకి వత్తాసు పలుకుతుందన్నారు. విమోచన దినాన్ని అధికారికంగా నిర్వహించకుంటే బీజేపీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జాతీయ జెండా ఎగుర వేస్తామన్నారు. వినతి అందించిన వారిలో బొట్ల శ్రీనివాస్, తండ కృష్ణగౌడ్, ఎల్లేష్, గడ్డం రమేష్, నర్సింహాచారి, బాల్ద సిద్ధులు, బాలరాజు, అశోక్, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శాంతియుతంగా పండుగలు జరుపుకోవాలి

యాదగిరిగుట్ట : చవితి నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్‌ను ప్రజలంతా శాంతి యుతంగా జరుపుకోవాలని ఎస్‌ఐ లింగయ్యయాదవ్ సూచించారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు.

మదర్‌థెరిస్సాకు నివాళి

ఆలేరు : మండల కేంద్రంలో శనివారం మదర్‌థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖుర్షీద్‌పాషా, మహేశ్, జితేందర్ పాల్గొన్నారు.

Zone Guide

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

రాజాపేట : మండలంలోని కుర్రారం కాంగ్రెస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నెమిల మహేందర్‌గౌడ్ శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా నీల నర్సింహ, ఉపాధ్యక్షుడిగా పెంటపర్తి నరేందర్‌రెడ్డి, కార్యదర్శిగా భూపతి యాదగిరి ఎన్నికైనట్లు తెలిపారు.

వీఆర్‌ఏల మండల కమిటీ

రాజాపేట : గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్‌ఏ)ల మండల నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా మైలారం కృష్ణ, ఉపాధ్యక్షుడిగా మీసాల జగన్, కార్యదర్శిగా నాగపురి చంద్రకళ, కోశాధికారిగా గజ్వేల్ కవిత ఎన్నికయ్యారు.

కాంగ్రెస్‌పై ఆరోపణలు మానుకోవాలి

మోటకొండూర్ : అధికారంలో ఉన్న టీఆర్‌ఎస్ పార్టీ ప్రజా సమస్యలను పక్కన బెట్టి ప్రతి పక్ష పార్టీలపై ఆరోపణలు చేయటాన్ని మానుకోవాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రేగు చంద్రశేఖర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ఆయన మాట్లాడారు. బుగ్గ శ్రీశైలం, నవీన్‌రెడ్డి, మల్లేష్, పాండురంగం, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

ఆలేరు : ఇటీవల ఆలేరులో జరిగిన భూక్రయ విక్రయాలలో అవకతవకలకు పాల్పడిన మధ్యవర్తిపై చర్యలు తీసుకోవాలని జిల్లా మైనార్టీ కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అండతో సదరు వ్యక్తి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాడన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

రాజాపేట : రఘునాథపురంలో శనివారం రాత్రి పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 15 మందిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 12 వేల నగదు, మూడు ద్విచక్రవాహనాలు, 10 సెల్‌ఫోన్లు స్వాదీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ బీసన్న తెలిపారు.

ఇంటర్వ్యూ



అశోక్‌కుమార్

అంశం : గొర్రెల పంపిణీ

పశువైద్యాధికారి, మోత్కూరు



మోత్కూరు : గొర్రెల యూనిట్లు అందించే కార్యక్రమం మోత్కూరు మండలంలో ముమ్మరంగా కొనసాగుతుందని మండల పశువైద్యాధికారి పి.అశోక్‌కుమార్ తెలిపారు.

సాక్షి : గొర్రెల కాపరుల సంఘాలు ఎన్ని ఉన్నాయి, సభ్యులు మంది ఉన్నారు ?

డాక్టర్ : పాతవి 9 గొర్రెల కాపరుల సొసైటీలు ఉండగా, 1567 మంది సభ్యులు ఉన్నారు. మూడు కొత్త సంఘాలు ఏర్పడగా 148 సభ్యులు ఉన్నారు.

సాక్షి : ఎంతమందికి ఇవ్వాలి. ఏమైనా రిజెక్ట్ అయ్యాయా?

డాక్టర్: 1521 మందికి యూనిట్లు ఇవ్వాలి. వివిధ కారణాలతో 194 యూనిట్లు పొందలేకపోతున్నారు.

సాక్షి : మొదటివిడతలో ఎంతమందికి ఇవ్వాలి, ఎన్ని ఇచ్చారు ?

డాక్టర్ : 763 మందికి ఇవ్వాలి. 96 యూనిట్లు ఇచ్చాము.

సాక్షి : గొర్రె పిల్లలను ఎక్కడి నుంచి కొనుగోలు చేస్తున్నారు.

డాక్టర్ : ఆంధ్రరాష్ట్రం నెల్లూరు జిల్లా నుంచి గొర్రెలు కొనుగోలు చేస్తున్నాము.

సాక్షి : ఒక లబ్ధిదారుడికి ఎన్ని గొర్రెపిల్లలు ఇస్తారు ?

డాక్టర్ : ఒకొక్కరికి ఒక యూనిట్‌గా 20 గొర్రెలు, ఒక్క పొట్టేలు ఇస్తాము.

సాక్షి : యూనిట్ ధర ఎంత, లబ్ధిదారులు ఏమైనా చెల్లించాలా ?

డాక్టర్: యూనిట్ ధర రూ.1.25 లక్షలు. ప్రభుత్వ సబ్సిడీ 93,750, లబ్ధిదారుడి వాటా 31,250.





సంస్థాన్ నారాయణపురం : మండలంలోని దేవిరెడ్డిబంగ్లా వద్ద ఉన్న బస్‌షెల్టర్‌లో ప్రయాణికులు కూర్చునే పరిస్థితి లేదు. రోడ్డు వేసే సమయంలో బస్‌షెల్టర్ ముందే మట్టి కుప్పలు పోశారు. కూర్చునే దిమ్మె కూడా పగిలిపోయి, షెల్టర్ మొత్తం చెత్తా చెదారంతో నిండిపోయింది.

ఫొటో పంపిన వారు : రమేష్, సంస్థాన్ నారాయణపురం

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 97053 46241

పిలాయిపల్లికి జలకళ



త్రిపుర కంపెనీ వద్ద నిండుగా ప్రవహిస్తున్న మూసీ నీరు

చౌటుప్పల్ : పిలాయిపల్లి కాల్వ ద్వారా వచ్చే మూసీ జలాలు మండలంలోకి ప్రవేశించాయి. రెండు రోజుల క్రితం మండలంలోకి చేరిన మూసీ జలాలు పరవళ్లు తొక్కుతూ దిగువకు పారుతున్నాయి. కాలువెంట ఉన్న గ్రామాల్లోని చెరువులు, కుంటల్లోకి ఈ నీటిని మళ్లిస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఎగువ నుంచి ప్రవాహం అధికమవ్వడంతో బండరావిరాల కత్వ వద్ద పిలాయిపల్లి కాల్వలోకి నీటిని వదిలారు. దీంతో కాల్వ ఉధృతంగా ప్రవహిస్తుంది. కొంత మంది రైతులు కాల్వలో మోటార్లు బిగించి పంటలకు నీళ్లు పారించుకుంటున్నారు.





కుంట్లగూడెం గ్రామ శివారులో...

న్యూస్ బాక్స్

అనాథాశ్రమంలో అన్నదానం



అన్నదానం చేస్తున్న కుటుంబ సభ్యులు

చౌటుప్పల్ : మండల కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఆరెగూడెం గ్రామానికి చెందిన దాసరి వెంకటకృష్ణ – దివ్యతేజల కుమార్తె శ్రీవర్ష, నల్లగొండ జిల్లా చిట్యాల మండలం గుండ్రాంపల్లికి చెందిన జివ్వాజి మత్స్యగిరి – మమతల కుమార్తె మోక్షిత పుట్టిన రోజులను పురస్కరించుకొని వారి కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాయి దీక్షిత్, బాలకృష్ణ, కరుణాకర్‌రెడ్డి, శంకరయ్య, లింగస్వామి, సుధాకర్‌రెడ్డి, ఇంద్రతేజ, కనకమ్మ, మధు, శేఖర్, మమత, యాదమ్మ పాల్గొన్నారు.

బాంబ్ స్క్వాడ్ తనిఖీలు



తనిఖీ చేస్తున్న బాంబ్‌స్క్వాడ్ బృందం

చౌటుప్పల్ : వినాయక చవితి పండుగ నేపథ్యంలో జాతీయ రహదారితో పాటు పలు గ్రామాల్లో శనివారం పోలీసులు ముమ్మరంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రం నుంచి వచ్చిన బాంబ్ స్క్వాడ్ బృందం వినాయక మండపాలు, ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల బ్యాగులు, బస్తాలను, బ్యాగులను తెరిచి చూశారు. అదే విధంగా జాతీయ రహదారిపై పంతంగి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక తనిఖీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

కార్మికుల శ్రేయస్సే ధ్యేయం



మాట్లాడుతున్న ప్రాంతీయ అధ్యక్షుడు యాదగిరి

రామన్నపేట : విద్యుత్ కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా 1104 యూనియన్ పని చేస్తుందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షుడు పి.యాదగిరి, ప్రధాన కార్యదర్శి ఎన్.వెంకటయ్యలు తెలిపారు. గుర్తింపు సంఘం ఎన్నికల ప్రచారాన్ని శనివారం రామన్నపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. అనంతరం జేపీ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యుత్ కార్మికులకు మెరుగైన వేతనాలతో కూడిన ప్రయోజనాలు చేకూర్చడంతో పాటు ఎన్ఎంఆర్, క్యాజువల్ లేబర్, కాంట్రాక్ట్ లేబర్, విలేజ్ ఎలక్ట్రిసిటీ వర్కర్లను క్రమబద్ధీకరించిన ఘనత యూనియన్‌దేనని అన్నారు. విద్యుత్ సంస్థల పరిరక్షణ, ఉద్యోగులకు భద్రతను కల్పించడం, అన్ని విభాగాల్లో పనిచేస్తున్న కాంటాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించడం, మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం సాధించడమే యూనియన్ ముందున్న లక్ష్యాలని తెలిపారు. డివిజన్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మేరెడ్డి రాంరెడ్డి, ఎం.థామస్, పి.శ్రీనివాస్, టి.శ్రీనివాసులు, జి.సోమేశ్వర్‌రెడ్డి, ఆర్.బాలు, ఎస్.ధర్మయ్య, సురేష్, జి.వెంకట్‌రెడ్డి, ఎం.ఆంజనేయులు, మహేష్, యాదగిరి, లింగస్వామి, రశీద్, ఫరూఖ్ ఉన్నారు.

క్రమశిక్షణతో చదవాలి

రామన్నపేట : క్రమశిక్షణతో చదివి విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సీఐ ఎన్.శ్రీనివాస్ సూచించారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఫ్రెషర్స్‌డే వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి తాను ఏర్పరచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు ప్రయత్నించాలని సూచించారు. రిటైర్డ్ డీవీఈఓ సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. ప్రిన్సిపాల్ టి.లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సర్పంచ్ నకిరేకంటి మొగులయ్య, అధ్యాపకులు లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, కిష్టయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రవిప్రసాద్, వెంకట్‌రెడ్డి, మాధవి, సులోచన, అబ్బాస్, అష్రఫ్, అశోక్, మమత, కౌసర్ ఉన్నారు.

గ్రామాభివృద్ధిలో యువజన సంఘాల పాత్ర కీలకం



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ లావణ్య

చౌటుప్పల్ : గ్రామాభివృద్ధిలో యువజన సంఘాల పాత్ర ఎంతో కీలకమని సర్పంచ్ బొంగు లావణ్య అన్నారు. మండల కేంద్రంలోని బంగారిగడ్డలో ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ నిధులు రూ. ఐదు లక్షలతో నిర్మిస్తున్న గోల్డెన్ యూత్ భవన నిర్మాణ పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూత్ భవనం నిర్మాణంతో ఈ ప్రాంత యువకులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు ఎండీ.ఘనీ, ఎండీ.బాబాషరీఫ్, నాయకులు బొంగు జంగయ్య, బొబ్బిళ్ల మురళి, అతహర్, ఎండీ.రఫీ, బాబుజానీ, షఫాయత్, సత్యనారాయణ, రవి, శంకర్, జాఫర్, జానీ, సులేమాన్, అహ్మద్, జమీర్, ఆసీఫ్, అప్సర్, ఫయాజ్, అక్రం, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

పరిహారం అందించాలి



సంస్థాన్ నారాయణపురం : ప్రభుత్వం మూడో విడత కరువు పరిహారాన్ని అందించాలి. కరువుతో నష్టపోయిన రైతులకు పరిహారం విడతల వారీగా ఇవ్వడం సరికాదు. పరిహారాన్ని పెంచి వెంటనే అందజేయాలి.

– యాస ముత్తిరెడ్డి, పుర్లకుంట

మిగతా జోన్ వార్తలు 12వ పేజీలో



మన చౌటుప్పల్
సాక్షి యాదాద్రి భువనగిరి
ఆదివారం | ఆగస్టు | 27 | 2017

మదర్ థెరిస్సా జయంతి

రామన్నపేట : మదర్ థెరిస్సా జయంతి సందర్భంగా శనివారం స్థానిక శ్రీహిందూ విద్యా సంస్థల ఆవరణలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ డాక్టర్ భాస్కర్‌రావు, ప్రిన్సిపాల్ టి.చంద్రశేఖర్, అకడమిక్ ఆర్గనైజర్ జీవీ. సురేష్, అధ్యాపకులు సయ్యద్, సతీష్‌రాజ్, ప్రభాకర్, శ్రీను, మహేష్, శ్రవణ్, ముజాహిద్, నాగేష్, కుమారస్వామి, జ్ఞానేశ్వరి, వెంకటరమణ, సుజాత, వెంకటేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మదర్ థెరిస్సా జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బెడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఎం.రమేష్, నాయకులు కరుణాకర్, ప్రకాష్, రమేష్, అతహర్, భాస్కర్, ప్రశాంత్, కాసుల వెంకటేశం, బాబా షరీఫ్ ఉన్నారు.

సభను విజయవంతం చేయాలి

చౌటుప్పల్ : ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ, జీఎంపీఎస్‌ల ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో కరపత్రాల ఆవిష్కరణ, యూనియన్ జనరల్‌బాడీ సమావేశాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కీసరి నర్సిరెడ్డి, ఎండీ.పాష, కొండె శ్రీశైలం, యుగంధర్‌రెడ్డి, లింగస్వామి, ఆవుల మల్లయ్య, పాండు, మల్లేశం ఉన్నారు.

వైభవంగా బోనాలు

చౌటుప్పల్ : మండలంలోని ఎస్.లింగోటంలో శనివారం కంఠమహేశ్వరస్వామి బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు, యువతులు బోనాలతో పురవీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో సర్పంచ్ చెన్నగోని విజయలక్ష్మి, నాయకులు పల్చం ఊషయ్య, రాచకొండ నర్సింహ, చెన్నగోని అంజయ్య, బొడిగె ఆనంద్, దశరథ, వెంకటేశం, గంగాపురం గంగాధర్, రాములు, లోడె భిక్షం, బక్కయ్య, నరహరి పాల్గొన్నారు.



Zone Guide

బీజేవైఎం మండల కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : బీజేవైఎం మండల కమిటీని శనివారం ఆ సంఘం మండల అధ్యక్షుడు ఎలుకరాజు వెంకటేశ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా దూర్క కృష్ణ, కానుగు కొండల్, బండ్ల మధు, బొమ్మని రాజు, ప్రధాన కార్యదర్శులుగా చింతకింది కిశోర్, రమణగోని గణేష్, కార్యదర్శులుగా అల్మాసిపేట గౌతమ్, శివకుమార్, యాట ప్రవీణ్, రావుల శంకర్, ఎల్లంకి శివ, కోశాధికారిగా కొల్లోజు అజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులుగా జనిగల లింగస్వామి, రమేష్, వెంకటేశ్, చైతన్య, శంకర్‌లు నియమితులయ్యారు.

సేవా కార్యక్రమాలు చేపట్టాలి

చౌటుప్పల్ : ప్రతి ఒక్క రూ సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీటీసీలు గోషిక సుమతి, చింతల భూపాల్‌రెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని బీసీకాలనీలో గోషిక లక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన షెడ్‌ను వారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు గోషిక కరుణాకర్, ట్రస్ట్ అధ్యక్షుడు గోషిక స్వామి, అంజయ్య, అనిత, వనిత, నర్మద, దినేష్‌కుమార్, కమల్‌నాథ్, విఘ్నేష్, సత్తయ్య, పోలోజు భాస్కరాచారి, రాధాకృష్ణ, ప్రభాకర్, బాలయ్య, సైదులు, శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు తప్పిన ముప్పు

రామన్నపేట : మండల కేంద్రం లోని సంజీవయ్యనగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ముప్పు తప్పింది. తరగతి గదులు శిథిలావస్థకు చేరడంతో వర్షాలకు భవనంపై నీరు నిలిచి పైకప్పు దెబ్బ తింది. శుక్రవారం కురిసిన వర్షానికి రెండో తరగతి గదిలో వరండా పైకప్పు పెచ్చులు ఊడిపడ్డాయి. రాత్రి సమయం కావడంతో ప్రమాదం తప్పింది. పాఠశాలలో 153 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.

భక్తిశ్రద్ధలతో వినాయకచవితి

సంస్థాన్‌నారాయణపురం : వినాయక చవితి వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా అత్యంత భక్తి శ్రద్ధలతో గణనాథులను ప్రతిష్ఠించారు. భక్తులను ఆకర్షించే విధంగా మండపాలను తీర్చిదిద్దారు.

చౌటుప్పల్ : వినాయక చవితి పర్వదిన వేడుకలను శుక్రవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. అన్ని గ్రామాల్లో యువజన సంఘాలు, అసోసియేషన్లు, కుల సంఘాలు, కాలనీవాసుల ఆధ్వర్యంలో మండపాలను ముస్తాబు చేసి విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. చౌటుప్పల్, లక్కారంలలో మట్టి విగ్రహాలను, మండల కేంద్రంలోని హైస్కూల్ వద్ద పేపర్లతో తయారు చేసిన వినాయకుడిని ప్రతిష్ఠించారు. ఆయా కార్యక్రమాల్లో సీఐ నవీన్‌కుమార్, ఎంపీటీసీలు చింతల భూపాల్‌రెడ్డి, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, బాతరాజు అండాలు, సర్పంచ్‌లు రమణగోని దీపిక, బొంగు లావణ్య, అంతటి రమేష్, సుర్వి నర్సింహ, దయాకరాచారి, చెన్నగోని విజయలక్ష్మి, నిర్వాహకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఢిల్లీ శంకర్‌రెడ్డి, బొబ్బిళ్ల ధనేష్, పోలోజు శ్రీనివాసాచారి, ఆకుల శ్రీకాంత్, బొబ్బిళ్ల మురళి, చింతల తిరుమల్‌రెడ్డి, తొర్పునూరి పరమేష్, అయ్యాడపు ప్రతాపరెడ్డి, భూపాల్‌చారి, సుభాష్‌చారి, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, సందగళ్ల నాగరాజు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం : పూజలు చేస్తున్న భక్తులు



చౌటుప్పల్ : గాంధీపార్క్‌లో వేసిన భారీ సెట్టింగ్

రామన్నపేటలో...



రామన్నపేట : మండల వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు, వివిధ గ్రామాల్లోని ముఖ్య కూడళ్ల వద్ద ప్రత్యేకంగా నిర్మించిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. రామన్నపేట, సాంఘిక సంక్షేమ వసతి గృహం, మునిపంపుల ఉమామహేశ్వర ఆలయంలో మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించారు. రామన్నపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, ఇంద్రపాలనగరంలో ఎంపీటీసీ మంటి సరోజ ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.

మట్టి విగ్రహాలతో ప్రయోజనం

చౌటుప్పల్ : మట్టి విగ్రహాలతో పర్యావరణానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి అన్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని మారుతీ కాటెక్స్ పరిశ్రమ, గాయత్రీ కళాశాల ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలుషితమవుతున్న పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్, ఎంపీటీసీ చింతల భూపాల్‌రెడ్డి, ప్రతినిధులు వనం రాజు, అవ్వారు గోవర్దన్, సుభాష్‌రెడ్డి, శ్రీనివాస్, బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, సత్తిరెడ్డి, శ్రీరాములు, గురునాథం పాల్గొన్నారు.



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కంపెనీ ప్రతినిధులు

ఇంటర్వ్యూ



గీతాంజలి
అంశం : వ్యవసాయం
ఏఈఓ

సంస్థాన్ నారాయణపురం :

ప్రశ్న : రైతు సమగ్ర సర్వే ఎంత వరకు వచ్చింది ?

జవాబు : సర్వే క్షేత్ర స్థాయిలో పూర్తైంది. ప్రస్తుతం ఆన్‌లైన్ ప్రక్రియ జరుగుతోంది. అది కూడా త్వరలోనే పూర్తి చేస్తాం.

ప్రశ్న : వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతంగా కనిపిస్తుంది. దీనిని ఏ రకంగా నివారించవచ్చు ?

జవాబు : నారు నాటే ముందే వాటి కొనలను తుంచి వేయాలి. దాని వల్ల పురుగు గ్రుడ్లు వృద్ధి చెందకుండా నివారించవచ్చు. పొలంలో అయితే ఎకరాకు 10 కిలోల కార్టాప్ హైడ్రో క్లోరైడ్, నాలుగు కిలోల గుళికలు లేదా అదే మోతాదులో కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకలో కలిపి చల్లుకోవచ్చు. లేదా లీటర్ నీటికి 1.6ఎంఎల్ మోనోక్రోటోఫాస్ గానీ, 2 ఎంఎల్ క్లోరోఫ్యూరిఫాస్ గానీ కలిపి పిచికారి చేయాలి.

ప్రశ్న : పత్తిలో రసం పీల్చు పురుగులు అధికంగా కనిపిస్తున్నాయి. దీని నివారణ చర్యలు ?

జవాబు : రసం పీల్చు పురుగు నివారణకు కాండానికి బొట్టు పెట్టే పద్ధతి చాలా ముఖ్యమైనది. దీని కోసం నీరు మరియు మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో కలిపి కాండానికి బొట్టు పెట్టాలి. దీని వల్ల ఖర్చు తగ్గడంతో పాటు చీడపీడల ఉధృతి తగ్గుతుంది.

ప్రశ్న : తక్కువ పెట్టుబడితో వ్యవసాయం చేసే పద్ధతి ఏమిటి ?

జవాబు : రైతులు ఎరువులు, పురుగు మందులకు అధికంగా పెట్టుబడి పెడుతున్నారు. ఎరువులు అధిక సంఖ్యలో వాడడం మంచిది కాదు. భూసార పరీక్షకు అనుగుణంగా ఎరువులు వాడితే ఖర్చు తగ్గుతుంది. పంట భూమిని కలుపు లేకుండా ఉంచుకోవడం వల్ల చీడపీడల ఉధృతి తగ్గుతుంది. దీని వల్ల పురుగు మందుల ఖర్చు కూడా తగ్గుతుంది.

టీమాస్ సభను విజయవంతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం : ఈ నెల 29న భువనగిరిలో తెలంగాణ సామాజిక ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే టీమాస్ ఫోరం ఆ విర్భావ సభను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో జరిగిన టీమాస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో కృష్ణయ్య, యాదయ్య, యాదయ్య, బాలకృష్ణ, స్వామి, రామస్వామి, ముత్యాల అంజయ్య, మల్లేష్, నర్సింహ్మ, శ్రీనివాసాచారి, ఎడ్ల సత్తయ్య, రాములు, గణేష్, లింగయ్య ఉన్నారు.

రామన్నపేట : ఈ నెల 29న భువనగిరిలో నిర్వహించనున్న టీమాస్ ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని కోరుతూ వివిధ ప్రజాసంఘాల నాయకులు శనివారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని మాజీ ఎంపీపీ నీల దయాకర్, టీమాస్ స్టీరింగ్ కమిటీ సభ్యుడు కూరెళ్ల నర్సింహాచారితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో జెల్లెల పెంటయ్య, పబ్బతి లింగయ్య, వేముల సైదులు, కందుల హన్మంతు, శానగొండ వెంకటేశం, బావండ్లపల్లి బాలరాజు, బోయిని ఆనంద్, కాసుల సైదులు, మేడి గణేష్, మేడబోయిన ధనుంజయ్, టి.కృష్ణ, ఆవనగంటి నాగేష్, లక్ష్మణ్, ఎ.మల్లేశం, అంకెం మురళి, బోళ్ల వెంకటేశం పాల్గొన్నారు.